# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

4th ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 21 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 48/ పేజీలు : 8 / వెల : రూ.5/-




రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు..



# ఆ గుండె ధైర్యం ఉన్న వ్యక్తి మందకృష్ణ

- ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే మందకృష్ణ మాదిగ, ఏపీ సీఎం చంద్రబాబు కారణం
- మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ..
- ఆ కులానికి వన్నె తెచ్చిన ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా..
- "ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి..గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయి
- సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు
- కమిషన్ ఇచ్చిన నివేదిక చాలా అద్భుతంగా ఉంది. ఇది అందరికీ మేలు చేస్తుంది : డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అమరావతి:** ఎస్సీ వర్గీకరణ ఈ స్థాయి వరకు వచ్చిందంటే మందకృష్ణ మాదిగ, ఏపీ సీఎం చంద్రబాబు కారణమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణపై ఆయన మాట్లాడారు. మాదిగ అని చెప్పగలిగే గుండె ధైర్యం కలిగిన వ్యక్తి మందకృష్ణ. ఆ కులానికి వన్నె తెచ్చిన ఆయనను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని చెప్పారు. "ఎస్సీ వర్గీకరణపై చాలా చర్చలు జరిగాయి. గుర్తింపు లేని కులాలపైనా విస్తృతంగా చర్చలు జరిగాయి. సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టి రాజీవ్ రంజన్ మిశ్రాతో ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదిక చాలా అద్భుతంగా ఉంది. ఇది అందరికీ మేలు చేస్తుందని ఆశిస్తున్నా"అని పవన్ అన్నారు.

# నెల రోజుల్లో గ్రూప్-2, 3 నియామకాలు పూర్తి చేస్తాం

సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగింది

- మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు
- సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేత
- కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే..
- జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే...
- తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది..
- స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు..
- పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు..
- నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది..
- నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది
- మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు
- కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదు
- నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు.. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా..
- ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి" : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి

2వ



**హైదరాబాద్:** సీఎం పదవి చేపట్టడం కన్నా.. జడ్పీటీసీగా గెలిచినప్పుడే ఎక్కువ ఆనందం కలిగిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మొదటిసారిగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన 'ప్రజాపాలనలో కొలువుల పండగ' కార్యక్రమంలో ఆయన పాల్గొని 'బిల్డ్ నౌ పోర్టల్'ను ప్రారంభించారు. పంచాయతీరాజ్,

# త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరతా..



వైకాపా అధినేత జగన్ వైఖరి, మోసం వల్లే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నా..

కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేను.. 2011లో వైకాపాలో చేరా...

- దాదాపు 14 ఏళ్లు ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైకాపా బలోపేతానికి కృషి చేశా..
- 2019 ఎన్నికల్లో విజయం ఖాయం అనుకుంటున్న వేళ మరో వ్యక్తిని తీసుకొచ్చి నిలబెట్టారు
- పార్టీ అధికారంలోకి వస్తే నన్ను ఎమ్మెల్సీ చేసి మంత్రి పదవి ఇస్తానని జగన్ బహిరంగంగా హామీ ఇచ్చారు
- జగన్ మాట విని కార్యకర్తలు, అభిమానులు పార్టీ విజయం కోసం పనిచేశారు
- అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మాట తప్పి వేరే వారికి మంత్రి పదవి ఇచ్చారు
- ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల వేళ మర్రి రాజశేఖర్‌కు పదవి అంటూ మోసం చేశారు
- పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేసిన నాకు కనీస గౌరవం ఇవ్వలేదు
- గుంటూరులో 53వేల ఓట్ల తేడాతో ఓడిపోయిన వారికి తిరిగి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు
- నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి పనిచేసిన నన్ను, కార్యకర్తలను కనీసం సంప్రదించలేదు
- ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన తర్వాతే పార్టీ మారుతున్నా...
- ఆత్మగౌరవం కోసమే వైకాపాను వీడుతున్నా..త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరతా..: మర్రి రాజశేఖర్

**గుంటూరు:** ఎలాంటి షరతులు లేకుండానే తెలుగుదేశం పార్టీలో చేరతానని ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన మర్రి రాజశేఖర్ తెలిపారు. గుంటూరులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "వైకాపా అధినేత జగన్ వైఖరి, మోసం వల్లే ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నా. కాంగ్రెస్ పార్టీలో ఉన్న నేను.. 2011లో వైకాపాలో చేరా. దాదాపు 14 ఏళ్లు ఉమ్మడి గుంటూరు జిల్లాలో వైకాపా బలోపేతానికి కృషి చేశా. 2019 ఎన్నికల్లో విజయం ఖాయం అనుకుంటున్న వేళ మరో వ్యక్తిని తీసుకొచ్చి నిలబెట్టారు. పార్టీ అధికారంలోకి వస్తే నన్ను ఎమ్మెల్సీ చేసి మంత్రి పదవి ఇస్తానని జగన్ బహిరంగంగా హామీ ఇచ్చారు. జగన్ మాట విని కార్యకర్తలు, అభిమానులు పార్టీ విజయం కోసం పనిచేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ మాట తప్పి వేరే వారికి మంత్రి పదవి ఇచ్చారు. ప్రతి ఎమ్మెల్సీ ఎన్నికల వేళ మర్రి రాజశేఖర్‌కు పదవి అంటూ మోసం చేశారు. పార్టీ కోసం నిస్వార్థంగా ..2వ పేజీలో

# ఎస్సీ వర్గీకరణపై మాట... నిలబెట్టుకుంటున్నాం

ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని చెప్పాం.. ఆ మాట నిలబెట్టుకుంటున్నామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. అసెంబ్లీలో ఆయన ఎస్సీ వర్గీకరణపై మాట్లాడారు.

బుడగజంగం కులాన్ని ఎస్సీలో చేర్చాలంటూ | చేసిన తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదం

- ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని గతంలోనే చెప్పాం..
- అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారం అవుతుందని గతంలోనే చెప్పా..
- జనగణన తర్వాత మరోసారి జిల్లాల వారీగా కేటగిరీల విభజన చేసేందుకు సిద్ధంగా ఉన్నాం
- 'ఏబీసీడీ కేటగిరీ విభజన కోసం 1996లో కమిటీ వేశాం..
- ఉమ్మడి ఏపీలో రేషనలైజేషన్, కేటగిరీలపై 2000 సంవత్సరంలో చట్టం చేశాం
- ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందేనని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చింది
- స్థానిక సంస్థల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లపై కూడా కమిటీ అధ్యయనం చేసింది
- ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలో నా ప్రయాణం కూడా సుదీర్ఘంగా సాగింది
- మొదట కమిటీ వేసినప్పటి నుంచి సుప్రీంకోర్టు తీర్పు వచ్చేవరకు ఉండటం నా అదృష్టం
- సామాజిక న్యాయం కోసం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్...
- పేదల కోసం శాశ్వత గృహనివాస పథకం తీసుకొచ్చిన మొదటి వ్యక్తి ఆయన..
- అంటరానితనం నిషేధానికి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నేనే వేశా...
- హోటళ్లు, మంచినీటి బావుల వద్ద వివక్ష పాటించకుండా చట్టపరంగా చర్యలు తీసుకున్నాం
- సాంఘిక సమానత్వంపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించాం : సీఎం చంద్రబాబు



**అమరావతి:** బుడగజంగం కులాన్ని ఎస్సీలో చేర్చాలంటూ చేసిన తీర్మానాన్ని ఏపీ అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. శాసనసభ తీర్మానాన్ని కేంద్రానికి పంపనున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని గతంలోనే చెప్పాం.. ఆ మాట నిలబెట్టుకుంటున్నామన్నారు. అసెంబ్లీలో ఆయన ఎస్సీ వర్గీకరణపై మాట్లాడారు. "అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపితే సమస్య పరిష్కారం అవుతుందని గతంలోనే చెప్పాను. జిల్లాల వారీగా కేటగిరి విభజన చేయాల్సి ఉంటుంది. జనగణన తర్వాత మరోసారి జిల్లాల వారీగా కేటగిరిల విభజన చేసేందుకు సిద్ధంగా ఉన్నాం" "ఏబీసీడీ కేటగిరి విభజన కోసం 1996లో కమిటీ వేశాం. ఉమ్మడి ఏపీలో రేషనలైజేషన్, కేటగిరిలపై 2000 సంవత్సరంలో చట్టం చేశాం. ఆ చట్టాన్ని కోర్టు కొట్టివేసింది. ఎస్సీ వర్గీకరణ జరగాల్సిందేనని ఉషా మెహ్రా కమిషన్ నివేదిక ఇచ్చింది. స్థానిక సంస్థల్లో కల్పించాల్సిన రిజర్వేషన్లపై కూడా కమిటీ అధ్యయనం చేసింది. ఎస్సీ వర్గీకరణ సాకారం కావడంలో నా ప్రయాణం కూడా సుదీర్ఘంగా సాగింది. మొదట కమిటీ వేసినప్పటి నుంచి సుప్రీం కోర్టు తీర్పు వచ్చేవరకు ఉండటం నా అదృష్టం. సామాజిక న్యాయం కోసం పరితపించిన మహనీయుడు ఎన్టీఆర్. పేదల కోసం శాశ్వత గృహనివాస పథకం తీసుకొచ్చిన మొదటి వ్యక్తి ఆయన. ఎస్సీల పట్ల వివక్ష ఇంకా కొనసాగుతుండటం బాధాకరం. అంటరానితనం నిషేధానికి జస్టిస్ పున్నయ్య కమిషన్‌ను నేనే వేశా. అంటరానితనం రూపుమాపడానికి ఎన్నో జీవోలు జారీ చేశాం. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటు చేశాం. హోటళ్లు, మంచినీటి బావుల వద్ద వివక్ష పాటించకుండా చట్టపరంగా చర్యలు తీసుకున్నాం. సాంఘిక సమానత్వంపై ఎన్నో అవగాహన సదస్సులు నిర్వహించాం

**ఆ ఘనత తెదేపాదే...** లోక్‌సభ స్పీకర్‌గా ఒక దళితుడిని చేసిన పార్టీ తెలుగుదేశం. స్పీకర్‌గా బాలయోగి ఎంతో బాగా రాణించారు. దళిత మహిళ ప్రతిభా భారతిని స్పీకర్ చేసిన ఘనత కూడా తెలుగుదేశానిదే. ఎస్సీ అయిన కాకి మాధవ రావును రాష్ట్ర సీఎస్‌గా చేసింది తెదేపానే. నేను యునైటెడ్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ఎస్సీ అయిన కేఆర్ నారాయణన్‌ను రాష్ట్రపతిని చేశాం. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా ఎస్సీ, ఎస్టీలకు కీలక పదవులు ..2వ పేజీలో

సూర్య
అనితెత్తిన సూర్య అస్త్రం వెలుగు
జాతీయ తెలుగు దినపత్రిక



# నెల రోజుల్లో గ్రూప్-2, 3 నియామకాలు పూర్తి చేస్తాం

**(మొదటిపేజి తరువాయి)**

గ్రామీణాభివృద్ధి, పురపాలక శాఖల్లో కారుణ్య నియామకాలకు సంబంధించి 922 మందికి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. కారుణ్య నియామకాలు క్రమం తప్పకుండా చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. "కారుణ్య నియామకాలు మీ హక్కు. గత ప్రభుత్వం కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల మీరు పదేళ్లు నష్టపోయారు. జాబ్ క్యాలెండర్‌తో పాటుగా కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందే. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిది. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదు. పేదలు, బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమవుతారు.



నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించింది. అందుకే ఏడాదిలోనే 59వేల ఉద్యోగాలు ఇచ్చాం. నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే భారాస ఓడిపోయింది. మాకు ఉద్యోగాలు ఇవ్వని మీకు ఉద్యోగాలు ఎందుకని నిరుద్యోగులు భారాసను ఓడించారు. కారుణ్య నియామకాలపై మాట్లాడే హక్కు భారాసకు లేదు. నిరుద్యోగుల బాధలు నాకు తెలుసు. ఉద్యోగ ఖాళీలను పెండింగ్ పెట్టొద్దని ఆదేశాలిచ్చా. పరీక్షలు నిర్వహించి నెల వ్యవధిలోనే ఫలితాలు ఇచ్చాం. 30, 40 రోజుల్లో గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3 ఉద్యోగాల నియామకాలు పూర్తి చేస్తాం. ఉద్యోగాలు ఇచ్చినా ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయి"అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై మాట...
# నిలబెట్టుకుంటున్నాం

**(మొదటిపేజి తరువాయి)** ఇచ్చింది. గతంలో ఎస్సీ అయిన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేశారు. ఇప్పుడు ఎస్టీ అయిన ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిగా చేసింది. ఎస్సీ కోసం రూ.8,400 కోట్లతో ఆర్థిక చేయూత పథకాలు తీసుకువచ్చాం. గతంలోనూ మాల, మాదిగ సామాజిక వర్గాలకు దామాషా ప్రకారం నిధులు కేటాయించాం. ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నా. నా రాజకీయ జీవితమంతా పేదలకు న్యాయం చేసేందుకే కృషి చేశాను. ఎస్సీ వర్గీకరణ అంశంలో మాకు సహకరించిన పవన్ కల్యాణ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నా.

**ఈ నెలలో పీ4 విధానం...** రాష్ట్రంలో మౌలిక వసతులు పెంచేందుకు గతంలో పీపీపీ విధానం తీసుకువచ్చాను. కొత్తగా ఈ నెలలో పీ4 విధానం తీసుకురానున్నాం. ఆర్థికంగా బాగున్న వారు సమాజానికి ఎంతోకొంత తోడ్పాటునందించాలి. పేదరికంలో ఉన్న 30 లక్షల కుటుంబాలను దత్తత తీసుకునే ఏర్పాట్లు చేస్తాం"అని సీఎం చంద్రబాబు అన్నారు.

## దుర్యోధనుడిగా అదరగొట్టిన రఘురామకృష్ణరాజు..
### అభినందించిన చంద్రబాబు, పవన్

**విజయవాడ:** నగరంలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో ఏపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా సాగాయి. ఉపసభాపతి రఘురామకృష్ణరాజు దుర్యోధనుడి



వేషధారణలో నటించి అదరగొట్టారు. 'ఏమంటివి.. ఏమంటివి.. అంటూ ఎన్టీఆర్ డైలాగ్స్‌తో రఘురామ ఏకపాత్రాభినయం చేశారు. ఆయన డైలాగ్‌లకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహా సభ్యులంతా చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. కేరింతలతో ప్రాంగణమంతా మార్మోగింది. తమ తమ స్థానాల్లో నిల్చొని రఘురామకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు, చంద్రబాబు పవన్, మంత్రి నారా లోకేశ్ చప్పట్లతో అభినందించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరావులు హాస్య నటనతో ఆకట్టుకున్నారు. ఇరువురు ఎమ్మెల్యేలు పాటలతో హాస్యం పండించారు. ఎమ్మెల్యేల నటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ తదితరులు కడుపుబ్బా నవ్వుకున్నారు. పల్నాటి బాలచంద్రుడి వేష ధారణలో మంత్రి కందుల దుర్గేష్ అదరగొట్టారు. వేషధారణ, అద్భుతమైన డైలాగ్‌లతో అందరినీ ఆకర్షించారు. దుర్గేష్ ప్రదర్శనకు సభ్యుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి.

## త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరతా

**(మొదటిపేజి తరువాయి)** పనిచేసిన నాకు కనీస గౌరవం ఇవ్వలేదు. చిలకలూరిపేట నుంచి గెలిచిన వ్యక్తి 2024లో గుంటూరుకు వెళ్లారు. అప్పుడు కూడా నియోజకవర్గంలో నన్ను సంప్రదించకుండా.. నన్ను కాదని వేరే వారిని నిలబెట్టారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత తిరిగి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. గుంటూరులో 53వేల ఓట్ల తేడాతో ఓడిపోయిన వారికి తిరిగి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి పనిచేసిన నన్ను, కార్యకర్తలను కనీసం సంప్రదించలేదు. అందుకే వైకాపాకు రాజీనామా చేస్తున్నా. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన తర్వాతే పార్టీ మారుతున్నా. ఆత్మగౌరవం కోసమే వైకాపాను వీడుతున్నా. త్వరలో తెలుగుదేశం పార్టీలో చేరతా" అని మర్రి రాజశేఖర్ తెలిపారు.

## ఆ యాడ్ చేశాను.. తప్పు తెలుసుకున్నాను..
# నేను ఆన్సర్ ఇవ్వాల్సిందే..

**బెట్టింగ్ యాప్స్ పై ప్రకాష్ రాజ్ స్పందన..**

**బెట్టింగ్ యాప్స్ కేసు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ యాప్స్ ప్రమోట్ చేసిన యూట్యూబర్స్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్, సినీతారలపై పోలీసులు కేసులు నమోదు చేశారు. ఇప్పటికే పలువురు తారలు విచారణకు హాజరయ్యారు. ఈ జాబితాలో సీనియర్ నటుడు ప్రకాష్ రాజ్ పేరు సైతం ఉంది.**

తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ కేసు సంచలనంగా మారింది. ఈ యాప్స్ ప్రచారకర్తలుగా ఉన్న సెలబ్రెటీలపై కేసు నమోదు చేసి విచారణకు పిలుస్తున్నారు పోలీసులు. ఇప్పటికే రీతూ



చౌదరి, విష్ణుప్రియ పోలీసుల విచారణకు హాజరై పలు విషయాలను వెల్లడించినట్లు తెలుస్తోంది. అలాగే వారిద్దరి బ్యాంక్ లావాదేవీలను సైతం పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇక ఈ బెట్టింగ్ యాప్స్ కేసు జాబితో హీరో విజయ్ దేవరకొండ, నటుడు ప్రకాష్ రాజ్ పేర్లు సైతం ఉన్నాయి. మరోవైపు ఈ యాప్స్ కేసు పై విజయ్ దేవరకొండ పర్సనల్ టీమ్ స్పందించింది. విజయ్ బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేయలేదని తెలిపింది. ఇక ఇప్పుడు నటుడు ప్రకాష్ రాజ్ సైతం ఈ కేసుపై ఎక్స్ వేదికగా స్పందిస్తూ ఓ వీడియో రిలీజ్ చేశారు. ప్రస్తుతం ఆన్ లైన్ గేమింగ్ యాప్స్ కేసుల గురించి.. తాను చేసిన యాడ్ గురించి చర్చ జరుగుతుందని.. అందరినీ ప్రశ్నించే తాను ఇప్పుడు సమాధానం చెప్పాలని అన్నారు. అలాంటి ప్రకటన ఎలా చేస్తారని అందరూ నన్ను ప్రశ్నిస్తున్నారు. 2016లో ఆ యాడ్ నా దగ్గరకు వచ్చింది. నేను చేసిన మాట నిజం. అది తప్పని కొద్ది నెలల్లోనే తెలుసుకున్నాను. 2017లో నా అగ్రిమెంట్ పొడిగిస్తానని వాళ్లు అడిగితే ఆ యాడ్ తెలియక చేశాను. అప్పటికే ఏడాది అగ్రిమెంట్ అయిపోయింది కాబట్టి.. వెంటనే దాన్ని ఆపమని చెప్పలేకపోయాను.. ఆ యాడ్ ప్రసారం చేయొద్దు.. నేను నటించను అని చెప్పాను. తర్వాత ఎలాంటి గేమింగ్ యాప్స్ ప్రచారం చేయలేదు. ఆ కంపెనీ ఇంకో కంపెనీకి 2021వో అమ్మేస్తే.. వాళ్లు సోషల్ మీడియాలో నా ప్రకటన ఉపయోగించారు. నేను లీగల్ నోటీసులు పంపించాను అంటూ చెప్పుకొచ్చారు.

### కొత్తిమీర చట్నీ.. తమిళనాడు స్పెషల్ రెసిపీ..! కేవలం 10 నిమిషాల్లో చేసే హెల్తీ చట్నీ..!

**తమిళనాడు ప్రత్యేకమైన వంటకాలలో కొత్తిమీర చట్నీకి ఒక ప్రత్యేక స్థానం ఉంది. ఇది తీపి, కారం, పులుపు సమతుల్యతతో రుచికరంగా ఉంటుంది. ఇడ్లీ, దోస, అన్నం, చపాతీలకు అద్భుతమైన కాంబినేషన్. తక్కువ సమయంలో ఇంట్లోనే ఈ ఆరోగ్యకరమైన చట్నీ తయారు చేసి కొత్త రుచిని ఆస్వాదించండి.**



తమిళనాడు ప్రత్యేకమైన వంటకాలలో కోతిమీర చట్నీ ఒకటి. ఇది మామూలు చట్నీలకు భిన్నంగా ఉండి గొప్ప సువాసన, తీపి కారం మేళవించిన రుచితో ఆకట్టుకుంటుంది. దక్షిణ భారతీయ వంటకాలైన ఇడ్లీ, దోస, ఉప్మా వంటి వంటకాలకు ఇది అదనపు రుచిని అందిస్తుంది. అంతేకాకుండా పరాటాలు, చపాతీలు, అన్నం, వడలు వంటి వంటకాలతో కూడా ఈ చట్నీ బాగా సరిపోతుంది. ఇంట్లో చేసే ఈ రెసిపీని ఫాలో అయి మీరు కూడా కొత్త రుచిని ఆస్వాదించండి.

## తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర సన్నివేశం..
# ఒకే వేదికపై రాజకీయ శత్రువులు..!

**ఇప్పటివరకు వరకు కూడా ఇద్దరి మధ్య ఉప్పు నిప్పుల మాటల యుద్ధం జరుగుతోంది. వ్యక్తిగతంగా కూడా తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. పరిధి దాటి ఆరోపణలు... కుటుంబాలపై కూడా బురద జల్లడాలు. ఇలాంటి సమయంలో ఈ ఇద్దరు రాజకీయ శత్రువులు ఒకే వేదికపై షేక్ అండ్ ఇచ్చుకుంటే, నవ్వుతూ పలకరించుకుంటే.. ఆత్మీయంగా మాట్లాడుకుంటే ఎలా ఉంటుందనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా మారింది.**

తెలంగాణ రాజకీయాల్లో ఆ ఇద్దరు బద్ధ శత్రువులు. విమర్శలు, ఆరోపణలు, నిందలు, కేసులు ఇలా ఇద్దరి మధ్య ప్రతిరోజు ఏదో ఒక వాదన. ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే అంత రాజకీయ వైరుధ్యం. తెలుగు రాష్ట్రాల్లో అందరికీ తెలిసిన ఆ ఇద్దరే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కానీ ఆసక్తికరంగా ఈ ఇద్దరు నేతలు ఒకే వేదికను పంచుకోబోతున్నారు. అది కూడా ఒకే అంశానికి మద్దతు ఇస్తూ... శుక్రవారం(మార్చి 21) జరగబోయే సౌత్ ఇండియా జేఏసీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరు హాజరవుతారు. పార్లమెంట్ నియోజకవర్గల పునర్విభజనలో దక్షిణ భారత రాష్ట్రాలకు జరగనున్న అన్యాయంపై తమిళనాడు సీఎం స్టాలిన్ ఒక జేఏసీ ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, మాజీ మంత్రి కేటీఆర్‌ను కూడా ఆహ్వానించారు. ఈ ఇద్దరు నేతలు శుక్రవారం ఉదయం బయలుదేరి చెన్నై చేరుకుంటారు. అక్కడ జరిగే సౌత్ ఇండియా జేఏసీ సమావేశంలో ఒకే



వేదికపై ఇద్దరు కూర్చుంటారు. అదే స్పీచ్‌పై షేక్ అండ్ ఇచ్చుకునే అవకాశం కూడా ఉంది. నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై కేటీఆర్, రేవంత్ రెడ్డి గళం విప్పనున్నారు. ఒకే అంశానికి మద్దతిస్తూ ఈ ఇద్దరు నేతలు మాట్లాడుతున్న ఒక వేదిక ఇప్పటివరకు ఇదే మొదటిది. ఇప్పటికే రాజకీయ వర్గాల్లో దీనిపై ఆసక్తి నెలకొంది. సౌత్ ఇండియా జేఏసీ స్టేజ్‌పై చెన్నైలో ఇద్దరు పలకరించుకుంటారా..? షేక్ అండ్ ఇచ్చుకుంటారా..? ఇద్దరు ప్రసంగాల్లో ఒకరి పేరు ఒకరు తీసుకుంటారా? ఇలా చాలా రకాలుగా చర్చలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు వరకు కూడా ఇద్దరి మధ్య ఉప్పు నిప్పుల మాటల యుద్ధం జరుగుతోంది. వ్యక్తిగతంగా కూడా తీవ్ర విమర్శలు చేసుకుంటున్నారు. పరిధి దాటి ఆరోపణలు%ో% కుటుంబాలపై కూడా బురద జల్లడాలు. ఇలాంటి సమయంలో ఈ ఇద్దరు రాజకీయ శత్రువులు ఒకే వేదికపై షేక్ అండ్ ఇచ్చుకుంటే, నవ్వుతూ పలకరించుకుంటే.. ఆత్మీయంగా మాట్లాడుకుంటే ఎలా ఉంటుందనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా మారింది.

## ఆ విషయం లో బాలయ్యను...
# కంగారు పెడుతున్న పవన్

**ఎంకిపెళ్లి సుబ్బిచావుకు వచ్చిందంటారు కదా..! ఇప్పుడు పవన్ కళ్యాణ్ సినిమా అప్‌డేట్ మరో ఇద్దరు హీరోలను కంగారు పెడుతుంది. ముందొచ్చిన చెవుల కన్నా.. వెనకొచ్చిన కొమ్ములు వాడి అన్నట్లు పవన్ సినిమా అప్‌డేట్ రాగానే అంతా అటువైపే చూస్తున్నారు. మరి పవర్ స్టార్ రాకపో ప్రాబ్లమ్‌లో పడిన ఆ ఇద్దరు హీరోలెవరు..? అసలేంటి సంగతి..?**



పవన్ కళ్యాణ్ సినిమాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుందిప్పుడు. కానీ ఆయ నెప్పుడు డేట్స్ ఇచ్చినా.. అలా 15, 20 రోజుల్లోనే రిలీజ్‌కు రెడీ అవు తాయి. ఈ క్రమంలోనే హరిహర వీరమల్లు మే 9న విడుదలకు సిద్ధమైంది. ఇక ఓజి రిలీజ్ డేట్ మాత్రమే తరువాయి. ఈ సినిమా సెప్టెంబర్ చివరి వారంలో వస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయి ప్పుడు. పవన్ కళ్యాణ్ సినిమాల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుందిప్పుడు. కానీ ఆయనెప్పుడు డేట్స్ ఇచ్చినా.. అలా 15, 20 రోజుల్లోనే రిలీజ్‌కు రెడీ అవుతాయి. ఈ క్రమంలోనే హరిహర వీరమల్లు మే 9న విడుదలకు సిద్ధమైంది. ఇక ఓజి రిలీజ్ డేట్ మాత్రమే తరువాయి. ఈ సినిమా సెప్టెంబర్ చివరి వారంలో వస్తుందనే వార్తలు వినిపిస్తున్నాయిప్పుడు. సుజీత్ తెరకెక్కిస్తున్న ఓజి షూటింగ్ 70 శాతం పూర్తైంది. పవన్ రెండంటే రెండు వారాలు డేట్స్ ఇస్తే మిగిలిన షూట్ కూడా పూర్తైపోతుంది. అది త్వరలోనే అడ్జస్ట్ చేయాలని చూస్తున్నారు పవర్ స్టార్. ఇదిలా ఉంటే ఓజి రిలీజ్ సెప్టెంబర్ చివరివారంలో ఉంటే మాత్రం.. ఇటు సాయి ధరమ్ తేజ్.. అటు బాలయ్యకు కంగారు తప్పకపోవచ్చు. సుజీత్ తెరకెక్కిస్తున్న ఓజి షూటింగ్ 70 శాతం పూర్తైంది. పవన్ రెండంటే రెండు వారాలు డేట్స్ ఇస్తే మిగిలిన షూట్ కూడా పూర్తైపోతుంది. అది త్వరలోనే అడ్జస్ట్ చేయాలని చూస్తున్నారు పవర్ స్టార్. ఇదిలా ఉంటే ఓజి రిలీజ్ సెప్టెంబర్ చివరివారంలో ఉంటే మాత్రం.. ఇటు సాయి ధరమ్ తేజ్.. అటు బాలయ్యకు కంగారు తప్పకపోవచ్చు. బాలకృష్ణ ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో అఖండ 2లో నటిస్తున్నారు. నార్త్ ఆడియన్స్‌ని దృష్టిలో పెట్టుకుని.. కుంభమేళా, హిమాలయాల్లోనూ షూట్ చేస్తున్నారు బోయపాటి. బాలకృష్ణ ప్రస్తుతం బోయపాటి శ్రీను దర్శకత్వంలో అఖండ 2లో నటిస్తున్నారు. నార్త్ ఆడియన్స్‌ని దృష్టిలో పెట్టుకుని.. కుంభమేళా, హిమాలయాల్లోనూ షూట్ చేస్తున్నారు బోయపాటి. ఈ సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. అదేరోజు సాయి ధరమ్ తేజ్ సంబరాల యేటిగట్టు సినిమాను కూడా విడుదల చేస్తామన్నారు మేకర్స్. ఈ సినిమాను సెప్టెంబర్ 25న విడుదల చేస్తామని ఇప్పటికే ప్రకటించారు. అదేరోజు సాయి ధరమ్ తేజ్ సంబరాల యేటిగట్టు సినిమాను కూడా విడుదల చేస్తామన్నారు మేకర్స్. సంబరాల యేటిగట్టు, అఖండ 2.. ఈ రెండూ ప్యాన్ ఇండియన్ సినిమాలే. వీటికి తోడు ఇప్పుడు ఓజి కూడా సెప్టెంబర్ చివరి వారంలో గానీ వచ్చిందంటే మాత్రం పోటీ మామూలుగా ఉండదు. ఒకవేళ పవన్ వస్తే.. తేజ్ సినిమా రాకపోవచ్చు. అలా చూసుకున్నా కూడా బాక్సాఫీస్ దగ్గర బాలయ్య వర్సెస్ పవన్ కళ్యాణ్ పోరు తప్పకపోవచ్చు. చూడాలిక.. ఏం జరగబోతుందో..? సంబరాల యేటిగట్టు, అఖండ 2.. ఈ రెండూ ప్యాన్ ఇండియన్ సినిమాలే. వీటికి తోడు ఇప్పుడు ఓజి కూడా సెప్టెంబర్ చివరి వారంలో గానీ వచ్చిందంటే మాత్రం పోటీ మామూలుగా ఉండదు. ఒకవేళ పవన్ వస్తే.. తేజ్ సినిమా రాకపోవచ్చు. అలా చూసుకున్నా కూడా బాక్సాఫీస్ దగ్గర బాలయ్య వర్సెస్ పవన్ కళ్యాణ్ పోరు తప్పకపోవచ్చు. చూడాలిక.. ఏం జరగబోతుందో..?

# రేపటి నుంచి పదో తరగతి పరీక్షలు..

రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లను స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసింది. శుక్రవారం నుంచి ప్రారంభ మయ్యే పరీక్షలు ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. అయితే, కాంపోజిట్ కోర్సు లో ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు జరగనుండగా.. సైన్స్ సబ్జెక్టులకు ఫిజికల్, బయోలజీ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు రెండు రోజులు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లను స్కూల్ ఎడ్యుకేషన్ పూర్తి చేసింది. శుక్రవారం నుంచి ప్రారంభ మయ్యే పరీక్షలు ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. పదో తరగతి పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. అయితే, కాంపోజిట్ కోర్సు లో ఫస్ట్ లాంగ్వేజ్ పరీక్ష మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 గంటల వరకు జరగనుండగా.. సైన్స్ సబ్జెక్టులకు ఫిజికల్, బయోలజీ పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు రెండు రోజులు నిర్వహిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతికి పరీక్షల కోసం 2650 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన 11,547 పాఠశాలల నుంచి 5,09,403 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో 2,58,895 మంది అబ్బాయిలు, 2,50,508 మంది అమ్మాయిలు ఉన్నారు. పదో పరీక్షల నిర్వహణలో భాగంగా 2,650 మంది సీఎస్ లు, డీవోలను, 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఇప్పటికే పాఠశాలల ద్వారా విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేసిన ఎగ్జామినేషన్ విభాగం.. అందని స్టూడెంట్స్ నేరుగా వారి హాల్ టికెట్లను www.bse.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతికి పరీక్షల కోసం 2650 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు పొందిన 11,547 పాఠశాలల నుంచి 5,09,403 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇందులో 2,58,895 మంది అబ్బాయిలు, 2,50,508 మంది అమ్మాయిలు ఉన్నారు. పదో పరీక్షల నిర్వహణలో భాగంగా 2,650 మంది సీఎస్ లు, డీవోలను, 28,100 మంది ఇన్విజిలేటర్లను నియమించారు. ఇప్పటికే పాఠశాలల ద్వారా విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేసిన ఎగ్జామినేషన్ విభాగం.. అందని స్టూడెంట్స్ నేరుగా వారి హాల్ టికెట్లను www.bse.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపింది. ఒక్క నిమిషం నిబంధనతో విద్యార్థులు చివరి నిమిషంలో ఉరుకులు పరుగులు తీస్తుండడం మరి కొంతమంది పరీక్షలు మిస్ అవుతుండడంతో ఈసారి విద్యార్థులకు ఊరటనిచ్చింది స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం. ఈసారి నుంచి విద్యార్థులకు కొంత వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పరీక్ష నిర్ణీత సమయం కంటే ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇచ్చారు. అంటే ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. అయితే, విద్యార్థులు కనీసం అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఆలస్యంగా పరీక్షా కేంద్రానికివెళ్లి ఇబ్బంది పడటంకంటే.. అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకుంటే టెన్షన్ లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయవచ్చునని అధికారులు సూచిస్తున్నారు. ఒక్క నిమిషం నిబంధనతో విద్యార్థులు చివరి నిమిషంలో ఉరుకులు పరుగులు తీస్తుండడం మరి కొంతమంది పరీక్షలు మిస్ అవుతుండడంతో ఈసారి విద్యార్థులకు ఊరటనిచ్చింది స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం. ఈసారి నుంచి విద్యార్థులకు కొంత వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పరీక్ష నిర్ణీత సమయం కంటే ఐదు నిమిషాల గ్రేస్ పీరియడ్ ఇచ్చారు. అంటే ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చినా పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారు. అయితే, విద్యార్థులు కనీసం అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకునేలా ఏర్పాటు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఆలస్యంగా పరీక్షా కేంద్రానికివెళ్లి ఇబ్బంది పడటంకంటే.. అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకుంటే టెన్షన్ లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్ష రాయవచ్చునని అధికారులు సూచిస్తున్నారు. పరీక్ష కేంద్రాలకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు దాంతోపాటు పరీక్షా కేంద్రం సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. మాల్ ప్రాక్టీస్ లేదా ఇతరత్రా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు ఇప్పటికే హెచ్చరించారు. ప్రతి పరీక్షా కేంద్రం చీఫ్ సూపర్డెంట్ ఆఫీస్ రూమ్ లో ఒక సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడ హైదరాబాద్లోని స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆఫీస్ లోని కంట్రోల్ రూమ్ నుంచి ప్రత్యేకంగా పర్యవేక్షించనున్నారు. విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకొని రావద్దని సూచించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఇప్పటికే ప్రశ్న పత్రాలపై క్యూఆర్ కోడ్ తో పాటు సీరియల్ నెంబర్ను విద్యాశాఖ ముద్రించింది. పరీక్ష కేంద్రాలకు పటిష్ట పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నారు దాంతోపాటు పరీక్షా కేంద్రం సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశాలు జారీ చేశారు. మాల్ ప్రాక్టీస్ లేదా ఇతరత్రా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు ఇప్పటికే హెచ్చరించారు.

నేడు భాకారాపేట,రేపు చిన్నగొట్టిగల్లు

# పంచాయతీ కార్యాలయం దగ్గర వేలం పాటలు

ఈఓపిఆర్డి సోమశేఖర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి రామ్ మోహన్

పాటదారులకు నిబంధనలు వర్తిస్తాయంటూ వెల్లడి

**చిన్నగొట్టిగల్లు మార్చి 20 సూర్య న్యూస్ :** నేడు అనగా శుక్రవారం ఉదయం 11గంటలకు భాకరాపేట పంచాయితీ పరిధిలో ఉన్న ప్రభుత్వ కాంప్లెక్సు, వారపు





సంత,పంచాయతీ బస్టాండు, షాపింగ్ రూములు వంటి ఆస్తులకు బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఈఓపి ఆర్డి సోమశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామ్ మోహన్ లు సంయుక్తంగా ప్రకటన చేశారు. ఈ వేలం పాటదారులు వారపు సంతకు 50,000, పంచాయతీ బస్టాండు 50,000, షాపింగ్ రూములు 30,000 లను వేలం పాటలో పాల్గొనే వ్యక్తులు తప్పకుండా చెల్లించాలన్నారు. పాట దారుడు ఆధార్ కార్డు కలిగిన నివాసపు నిర్ధారణ కలిగిన నకలను ఇవ్వాలన్నారు. హెచ్చు పాటదారుడు ధారావత్తు పోవంగా, హెచ్చు పాట మొత్తమును వేలం తేదీ నుండి 7 రోజుల్లోపు చెల్లించవలెను. లేనిచో ధారావత్తును గ్రామపంచాయతీ నిధికి దండగ పద్దు కింద జమ కట్టుకుని రెండవ హెచ్చుదారునికి అవకాశం కల్పించబడునన్నారు. వేలము పాటల్లో పాల్గొనే వారు పంచాయతీ నిబంధనలకు లోబడి గ్రామ పంచాయతీలకు ఎలాంటి బకాయిలు ఉండరాదు అన్నారు. హెచ్చు పాటదారుడు వేలం పాట మొత్తంలో 3% స్టాంప్ డ్యూటీ చెల్లించి సొంత ఖర్చులతో అగ్రిమెంట్ రాసి ఇవ్వవలెనని, వేళము రద్దుచేటుకు గాని వాయిదా వేయుటకు గాని గ్రామపంచాయతీకి సర్వహక్కులు కలవని కార్యదర్శి గిరిబాబూ, రామ్మోహన్ తెలియజేశారు.అంతేకాకుండా శనివారము ఉదయం 11 గంటలకు చిన్నగొట్టిగల్లు గ్రామపంచాయతీకి చెందిన ప్రభుత్వ బహిరంగ వేలము నిర్వహించబడునని కార్యదర్శి గిరిబాబు తెలిపారు.

# శవం శివొంతో సమానం

## మేఐహెల్ప్‌యు ఫౌండేషన్

**ప్రొద్దుటూరు మార్చి 20 సూర్య న్యూస్:** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మరణించగా అంతిమ సంస్కారాలు చేయడానికి



మూడు రోజులు గడిచిన బంధువులు ఎవరు లేకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుభహాన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి గురువారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు, ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుభహాన్,అహమద్ హుస్సేన్,వైస్ ప్రెసిడెంట్ మునీంద్ర,సెక్రటరీ నరేంద్ర కుమార్ మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

**తాళ్ళపూడి మార్చి 20 సూర్య న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అయిన రాగోలపల్లి గ్రామంలో లో గురువారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవం నిర్వహించినట్లు



పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు తెలియ జేసారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో పిచ్చుకల చిత్ర పటాలు ప్రదర్శించి ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు పిచ్చుకల దినోత్సవం ఈ విధముగా ఏర్పడినది అనే విధానాన్ని గురించి మరియు దాని ఆవశ్యకతను గురించి విద్యార్థులకు వివరించి పిచ్చుకలు,మరియు జనావాసాల్లో ఎక్కువగా కనిపించే ఇతర పక్షుల గురించి, వాటి మనుగడకు వాటిల్లుతున్న ముప్పు గురించి ప్రజల్లో అవగాహన పెంచడం దీని వెనుక ఉన్న ఆశయం ఈ దినోత్సవాన్ని భారతదేశానికి చెందిన నేచర్ ఫరెవర్ సొసైటీ , ఫ్రాన్స్ కు చెందిన ఈకోసిస్ యాక్షన్ ఫౌండేషన్ మరిన్ని జాతీయ అంతర్జాతీయ సంస్థలతో కలసి ప్రారంభించాయి నేచర్ ఫరెవర్ సొసైటీ స్థాపకుడు మరియు ప్రకృతి పరిరక్షకుడు ఐన మహమద్ దిలావర్ నాసిక్ లో పిచ్చుకల పరిరక్షణ ప్రయత్నాలలో తన ప్రస్థానాన్ని ప్రారంభించాడు ఒకసారి సొసైటీ కార్యాలయంలో కబుర్ల మధ్యలో ప్రపంచ పిచ్చుకల దినోత్సవం అనే ఆలోచన వచ్చింది పిచ్చుకలు, ఇతర సాధారణ పక్షుల పరిరక్షణను గురించిన సందేశాన్ని ఇవ్వడానికి ఒకరోజును అంకితం చేయడంతోపాటు జీవ వైవిధ్యానికి తగిన అందాన్ని చేకూర్చడానికి ఈ దినోత్సవం జరుపుకుంటారు ఇది మొదటిసారిగా 2010లో వివిధ ప్రాంతాలలో వేడుకగా నిర్వహించబడింది ఈ సందర్భంగా కళల పోటీలు, అవగాహనా సదస్సులు, ఊరేగింపులు జరిగాయి పక్షుల మనుగడకున్న ముప్పులపై అవగాహనతో పాటు ప్రపంచ నలుమూలలా ఉన్న పక్షి పరిరక్షకులు ఒకరితో ఒకరు సంప్రదించుకొని, సహకరించుకొనడం ఈ దినంయొక్క లక్ష్యం అని అన్నారు విద్యార్థులు కూడా పక్షుల పరిరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా కుమారి, మ. భో.కార్మికురాలు వరలక్ష్మి, విద్యార్థులు ఉన్నారు.

# నారాయణ విద్యాసంస్థలకు ప్రత్యేక జియో

ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ కళాశాలను సీజ్ చేయాలి

**రాయదుర్గం మార్చి 20 సూర్య న్యూస్** అకాడమిక్ ఇయర్ కాకముందే 9వ తరగతి విద్యార్థులకు పదవ తరగతి తరగతులు బోధిస్తున్నారు నారాయణ విద్యా సమస్యలను



స్పష్ట చేయాలి %ాం%ళీ% అనంతపురం జిల్లా కోశాధికారి అంజనేయులు %ఙళీ×% రాష్ట్ర కమిటీ సభ్యులకు బంగి శివ రాయదుర్గం పట్టణం విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలు పూర్తి కాకముందే 9వ తరగతి విద్యార్థులకు పదవ తరగతి క్లాసులు బోధిస్తున్న నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలి వేళ్ళకు వేలు ఫీజులు కట్టించుకుంటూ మా స్కూల్లో మంచి చదువులు ఉంటాయని విద్యార్థి తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అకాడమిక్ ఇయర్ ఓపెన్ కాకముందే విద్యార్థుల తల్లితండ్రుల దగ్గర నుంచి వేళ్ళకు వేలు ఫీజు కట్టించుకుంటూ అడ్మిషన్లు నిర్వహిస్తున్న నారాయణ కళాశాలపై చర్యలు తీసుకోవాలని మండల విద్యాశాఖ అధికారికి గానికి తెలియజేయడం జరిగింది విద్యాశాఖ అధికారి గారు స్పందించి స్కూల్ దగ్గరికి వెళ్లి విద్యాసంస్థలకు సంబంధించిన బుక్స్ రూమ్ ను సీజ్ చేయడం జరిగింది నారాయణ విద్యాసంస్థలలో అవినీతి అక్రమాలు పై సమగ్ర విచారణ జరిపించాలని తెలియజేశారు నారాయణ విద్యాసంస్థపై ఎన్ని అవినీతి ఆరోపణలు వచ్చిన ఏ విద్యాశాఖ అధికారి కూడా పట్టించుకోవడం లేదు తూతూ మంత్రంగా వెళ్లి విజిట్ చేయడం జరుగుతుంది కావున జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి నారాయణ కళాశాల సీట్ చేయాలని ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తిక్ వలి నవీన్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.


# చిన్న తుంబలం గ్రామంలో మట్కా మాఫియాలో మహాదేవ బ్రాండ్..!

మూడు పూలు ఆరుకాయలుగా ఖాకీల వ్యాపారం..!...చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న పోలీసులు..!

**పెద్ద కడబూర్ మార్చి 20 సూర్య న్యూస్** మండలం లో చిన్న తుంబలం గ్రామంలో మట్కా ఆడి అతి తొందరలో కోటీశ్వరుడు కావాలన్న ఆశ తో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇరవై కి 1800 వందలు వేలకి లక్షల్లు , లక్షలాది రూపాయలు లెక్కుంటే రాత్రికి రాత్రి లక్షాధికారి కావాలన్నా ఆశతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయి.అయినా ఈరోజు కాకుంటే రేపు, రేపు కాకుంటే మరునాడు అయినా లక్ష ఛాన్స్ వస్తే కొట్టకపోతామా...?లక్షాధికారి కాకపోతామా..? అన్న పిచ్చి ఆశతో మాయదారి మట్కలో పడి అప్పుల పాలవుతున్న ఎన్నో కుటుంబాలు చాలా ఉన్నాయి. ఇలాంటి మాయదారి మట్కా చిన్న తుంబలం గ్రామంలో చాప కింద నీరుల జోరుగా కొనసాగుతుంది. అత్యాశతో మట్కా ఆడేవారు బిటర్లకు వరంగా మారారు.మట్కా కాసేవాడు ఆ మత్తులో చిత్తవుతుంటే, మట్కా బీటర్లు మాత్రం లక్ష రూపాయలు దోచుకుంటున్నారు.గత ప్రభుత్వం నుంచి ఈ మట్కా దందా జోరుగా కొనసాగుతుంది. అడిగే వారు లేరని, అడిగిన వారిని కాసులతో నోరు మూయిస్తామంటూ గ్రామంలో గుసగుసలు. మట్కా,పేకాట,కర్ణాటక మద్యం, ఆంధ్ర మద్యం అసాంఘిక కార్యక్రమాలను నియంత్రించడంలో



పోలీసులతోపాటు, నిఘావర్గాలు దృష్టి సాధించడం లేదు. సరిహద్దు ప్రాంతాలపై నిగపెట్టడం లేదని స్థానికంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పోలీసులు గ్రామాల్లో నిఘా నేత్రాలు ఉన్న ఫలితం లేకుండా పోయింది స్టేషన్లో ప్రత్యేక నిఘ నేత్రాలు ఏర్పాటు చేసినప్పటికీ ఏ మాత్రం పనిచేయడం లేదని గ్రామంలో ఎవరికి వారే మాట్లాడుకుంటున్నారు.మట్కా అడ్డాల పై దాడులు చేయడం లేదు..?మట్కా పై పోలీస్ శాఖ మరింత కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మట్కా పేకాట అడ్డాలపై నిఘా పట్టిష్టం చేసి సరిహద్దు




ప్రాంతాలపై ఎప్పటికప్పుడు దాడి చేసి సామాన్యులు మరియు నిరుపేద కుటుంబాలు మట్కా బారిన పడకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని చిన్న తుంబలం గ్రామస్తులు కోరుకుంటున్నారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు మట్కా ఆడే వారి పైన, రాసే వారిపైన చర్యలు తీసుకుంటారో...? లేదో చూడాల్సింది.

# పోషన్ భీ – పడాయి భీ శిక్షణా తరగతులు

**చౌడేపల్లి మార్చి20 సూర్య న్యూస్:** మండలం లోని అన్ని అంగన్ వాడి కార్యకర్తలకు మండల పరిషత్ పాఠశాల చౌడేపల్లి నందు పోషన్ బీ – పడాయి భీ అనే కార్యక్రమం



పై మూడు రోజుల శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ నవచేతన కార్యక్రమం లో బిడ్డ పుట్టినప్పటి నుండి మూడు సంవత్సరముల పిల్లలకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమం జరుగుతాయో తెలియజేశారు. ఆదర్శశీల కార్యక్రమం క్రింద మూడు సంవత్సరాల నుండి ఆరుసంవత్సరాల పిల్లలు అంగన్ వాడి కి రావడానికి కాస్ట్ మరియు నో కాస్ట్ తో మెటీరియల్ తయారుచేసుకోవచ్చునని తెలియజేశారు.సున్నా నుండి ఆరు సంవత్సరముల పిల్లలకు గ్రోత్ మానిటరింగ్ ఎలా చేయాలో తెలిపారు.కేంద్రప్రవేశ పెట్టిన నూతన విధానం విడియో ద్వారా అంగన్ వాడి కార్యకర్తలకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్లు సులోచన,రమాదేవి పాల్గొన్నారు.

ఈ నెల 22వ తేదీన డిప్యూటీ సీఎం జిల్లా పర్యటనను

# విజయవంతం చేయాలి

: జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

**కర్నూలు మార్చి 20 సూర్య న్యూస్ :** ఈ నెల 22వ తేదీన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జిల్లాకు రానున్నారని, ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పకడ్బందీగా చేసి జిల్లా పర్యటనను విజయవంతం



చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. డిప్యూటీ సీఎం ఓర్వకల్లు మండలం పూడి చెర్ల గ్రామ పరిధిలో ఉన్న రైతు పొలంలో ఫార్మ్ పాండ్ కు భూమి పూజ చేసి, తదుపరి బహిరంగ సభలో పాల్గొననున్న సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లు, భద్రత గురించి ఎస్పీ తో చర్చించారు. సుమారు 4 వేల మంది వరకు బహిరంగ సభకు హాజరవుతారని, అందుకనుగుణంగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. స్టేజ్ అరేంజ్మెంట్స్, బ్యారికేడింగ్ తదితర ఏర్పాట్లకు సంబంధించి ఆర్ అండ్ బి ఎస్ ఈ కి పలు సూచనలు ఇచ్చారు. వేదికపై చేయవలసిన ఏర్పాట్లను చూసుకోవాలని జడ్పీ సీఈవో ను ఆదేశించారు. పారిశుధ్య చర్యలు,శిలా ఫలకం ఏర్పాటు, బ్యాక్ డ్రాప్, తాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సౌండ్ సిస్టమ్, ఎల్ ఈ డి లు, తదితర ఏర్పాట్లపై తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలని, శుక్రవారం సాయంత్రం ఏర్పాట్లు పూర్తి కావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్, ఎస్పీ ఓర్వకల్లు ఎయిర్ పోర్ట్ ను సందర్శించి తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, జడ్పి సి ఇ ఒ నాసర రెడ్డి ,ఎస్ ఇ పిఆర్ రామచంద్రారెడ్డి,ఎస్ ఇ ఆర్ %ల% బి మహేశ్వర్ రెడ్డి,ఎస్ ఇ ఆర్ డబ్లు ఎస్ నాగేశ్వరరావు, ఎస్ ఇ ట్రాన్స్ కో ఉమాపతి, డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ శాంత కుమారి , ఆర్ టి సి ఆర్ఎం శ్రీనివాసులు , కర్నూలు ఆర్ డి ఓ సందీప్ కుమార్, డ్వామా పిడి వెంకట రమణయ్య, మెప్మా పి డి నాగ శివ లీల, డి ఇ పి ఆర్ ఓ జయమ్మ , కర్నూలు డి ఎస్ పి బాబు, ప్రసాద్, డి ఎమ్ సివిల్ సప్లైస్ నాగ సుధ ,డి ఎస్ ఓ రాజా రఘువీర్, డిప్యూటీ డి ఏం హెచ్ ఓ భాస్కర్,డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ అవినాష్ జయసింహ, డి పి ఓ భాస్కర్, ఎక్సైజ్ ఇంచార్జి మద్దన్న , సురేష్ , ఓర్వకల్లు తహసీల్దార్ విద్యాసాగర్,ఎంపిడిఒ తదితరులు పాల్గొన్నారు.

రాగి, వరి పంటల ను పరిశీలించిన

# పురం వ్యవసాయ సహాయ సంచాలకులు

**హిందూపురం మార్చి 20సూర్య న్యూస్:** స్థానిక నియోజకవర్గం పరిధిలోని లేపాక్షి మండలం గౌంగటిపల్లి గ్రామం నందు రైతులు శ్రీనివాస్ రెడ్డి, దివాకర్ రెడ్డి, కళావతమ్మ ,చౌడి రెడ్డి వరి మరియు రాగి పంట పొలాలను



గురువారం పురం వ్యవసాయ సహాయ సంచాలకులు సనా వుల్లా పరిశీలించడం జరిగింది. ముఖ్యంగా హిందూ పురం వ్యవసాయ సహాయ సంచాలకులు సనావుల్లా వరిలో కలుపు నివారణ చర్యలను చేపట్టాలని రైతులకు తెలియజేయడం జరిగినది. అలాగే వరిలో పొటాష్ ఎరువు వాడకం ఆవశ్యకతను ఎకరాకు దుక్కిలో 25 కేజీలు పై పాటుగా వాడాలని రైతులకు వివరించడం జరిగినది. వరి పంట నాటిన 18– 20 రోజుల తర్వాత కౌన్సిల్ ఆక్టిల్ 90 గ్రాములు ఒక ఎకరానికి కలుపు మందులు వాడి కలుపును అదుపులో ఉంచ వచ్చని రైతులకు తెలియజేయడం జరిగినది. అదేవిధంగా రాగి పంటను పరిశీలించి మేలైన రాగి రకాలైన వకుల, తిరుమల వంటి రకాన్ని వాడి అధిక దిగుబడిని సాధించాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి శ్రీలత వ్యవసాయ విస్తరణ అధికారిని పుష్పలత, రైతు సేవా కేంద్రం సిబ్బంది తిరుమలేష్ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అసభ్యంగా ప్రవర్తించిన...

# స్కూల్ అసిస్టెంట్‌పై సస్పెన్షన్ వేటు

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల మార్చి 20 సూర్య న్యూస్ :** ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన సాంఘిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ యం.బొజ్జన్న ను సస్పెండ్ చేసినట్లు జిల్లా కలెక్టర్ జి.



రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్యాపిలి మండలంలోని ఏనుగుమర్రి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న సాంఘిక శాస్త్ర స్కూల్ అసిస్టెంట్ యం. బొజ్జన్న విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనందున సంబంధిత ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విధుల నిర్వహణలో తీవ్ర అలసత్వం వహించడమే కాకుండా విద్యార్థుల పట్ల అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించినట్లు మండల విద్యాశాఖ అధికారి, డిప్యూటీ విద్యాశాఖ అధికారి తమ నివేదికల్లో వెల్లడించినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు స్కూల్ అసిస్టెంట్ యం. బొజ్జన్నపై తగు చర్యలు తీసుకోవాలని వ్రాతపూర్వకంగా కూడా ఫిర్యాదు చేసినట్లు నివేదికలో తెలిపారన్నారు. పాఠశాల విద్యార్థినులను విచారించగా స్కూల్ అసిస్టెంట్ అసభ్యంగా ప్రవర్తించినట్లు తెలియజేసినట్లు నివేదికలో పేర్కొన్నారు. గతంలో పాఠశాల హెడ్మాస్టర్ స్కూల్ అసిస్టెంట్ ను తన ప్రవర్తన మార్చుకోవాల్సిందిగా హెచ్చరించినప్పటికీ అతని ప్రవర్తల్లో మార్పు రాకపోవడం విచారకరమని నివేదికలో వెల్లడైనట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థినులపై స్కూల్ అసిస్టెంట్ యం.బొజ్జన్న ప్రవర్తన సరిగా లేని కారణంగా ఉపాధ్యాయుల నీతి, నియమావళి (%ఞు ¬ూచీ, ూఖీుఱశీ% 17) ని ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయినందున సంబంధిత స్కూల్ అసిస్టెంట్ ను సస్పెండ్ చేస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


# వర్గ విభేదాలు వద్దు – పార్టీ బలోపేతమే ముద్దు

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం – తెదేపా యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్

**హొళగుంద మార్చి 20 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వర్గ విభేదాలు వీడి గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతం కోసం కృషి చేసి ,వర్గం విభేదాలు వద్దు – పార్టీ బలోపేతమే ముద్దు అనే విధంగా పార్టీ కార్యకర్తలు పని చేయాలని తెదేపా యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ అన్నారు.గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తల సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అహర్నిశలు కృషి చేయాలన్నారు. వర్గాలుగా విడిపోయి భేదాభిప్రాయాలు పెట్టుకోకూడదని, తెలుగుదేశం పార్టీ కుటుంబంలో ప్రతి ఒక్కరూ బేధాలు ఉన్న అందరూ కలిసి కుటుంబ సభ్యులుగా పార్టీ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా ప్రతి బుధవారం ఆలూరు తెదేపా కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ చేపట్టడం జరుగుతుందని నాయకులకు గానీ కార్యకర్తలకు గానీ ఎలాంటి సమస్యలు ఉన్న పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో అర్జీ రూపంలో ఇస్తే ఖచ్చితంగా పరిష్కారం చేస్తామని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదామని కార్యకర్తలు నాయకులు ఆ దిశగా పని చేయాలన్నారు.పార్టీలో కుటుంబ సాధికార



సారథుల పేరిట కొత్త వ్యవస్థకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారని వెల్లడించారు. ప్రతి 30 కుటుంబాలకు ఈ సాధికార సారథి ఇన్చార్జ్ గా వ్యవహరిస్తారన్నారు.ఆర్థిక అసమానతలు తొలగించేలా ఈ సారథులు పని చేస్తారని తెలిపారు. సాధికార సారథులుగా మహిళలకు సమ ప్రాధాన్యం ఇస్తామన్నారు.ప్రతి కుటుంబానికి న్యాయం చేసేందుకు ఈ విభాగం పని చేస్తుందని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడిని ప్రతి కార్యకర్తను గుర్తించి, పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. వర్గ విభేదాలు వీడి ప్రతి ఒక్కరు పార్టీ కోసం కుటుంబ సభ్యులు లాగా కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు పంపాపతి,



అబ్దుల్ సుభాన్, సిబిఎన్ ఆర్మీ మోయిన్, అబ్దుల్ రహిమాన్, ఎల్లార్తి మల్లికార్జున, తెదేపా మైనార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదాం, దిడ్డి వెంకటేష్, శాలి అమాన్, శాలి మెహబూబ్ భాష,అంజి,జాకీర్,తెలుగు యువత జిల్లా కార్యదర్శి సురేంద్ర నాయుడు (సూరి),తిక్క స్వామి,సిద్దు, టిఎన్ఎస్ఎఫ్ మల్లి, ఎల్లార్తి మహేష్, ఎంపిటిసి బసప్ప, అత్తావుర్రహమాన్ ,సర్దార్, మండల తెదేపా నాయకులు కార్యకర్తలు తోకా వెంకటేష్,రాజన్న, లద్దే అదెప్ప, ఎస్ఎంసి చైర్మన్ ద్వారకానాథాచారి,బిజెపి జనసేన నాయకులు చిన్న ,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సూర్య



## పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా
# ఎల్ భాస్కర్ ఏకగ్రీవ ఎన్నిక

**పలమనేరు మార్చి 20 సూర్య న్యూస్:** పలమనేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎల్ భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. న్యాయవాద వృత్తిలో 26 సంవత్సరాలుగా రాణిస్తున్న





ఎల్ భాస్కర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఏకగ్రీవ ఎన్నిక కావడం పట్ల ఆప్తులు, శ్రేయోభిలాషులు, మిత్రులు అభినందనలు తెలియజేశారు. ఏజీపీగా నాలుగు సంవత్సరాలు సేవలందించి, నోటరీగా సేవలందిస్తున్న భాస్కర్. విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలు పు ణికి పుచ్చుకొని 92బ 93 సంవత్సరాలలో డిగ్రీ కాలేజ్ చైర్మన్గా ఎన్నుకోబడ్డారు.టిడిపి లీగల్ సెల్ చిత్తూరు జిల్లా అధికార ప్రతినిధిగా, వాల్మీకి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా, అటు న్యాయవాద వృత్తిలోనూ ఇటు సేవా రంగంలో విశేష సేవలు చేసిన, చేస్తున్న ఎల్ భాస్కర్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎల్ భాస్కర్ ఎన్నిక కావడం పట్ల తోటి న్యాయవాదులు శ్రేయోభిలాషులు అభినందనలతో ముంచెత్తారు.పలమనేర్ బార్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడిగా కే.లక్ష్మీపతి అధ్యక్షుడిగా ఎల్ భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ గా వి చంద్రశేఖర్, షరీఫ్.జనరల్ సెక్రెటరీగా బి బర్కత్, జాయింట్ సెక్రెటరీగా జి ఆర్ రవి ట్రెజరర్ గా ఫామిద్ భాష, లైబ్రేరియన్ గా ఇబ్రహీం, లేడీ రిప్రజెంటేటివ్ గా మహేశ్వరి, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీగా రంజిత్ షా ను ఎన్నుకోవడం జరిగిందని ఈ సందర్భంగా ఎన్నికల అధికారి నారాయణరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ మరియు జూనియర్ మహిళ న్యాయవాదులు పాల్గొన్నారు.

## సర్వీస్ వర్కర్స్ యూనియన్ మండల మీటింగ్

**చిత్తూరు మార్చి 20 సూర్య న్యూస్:** గుడిపాల మండలం లో నిర్వహించడం అయినది.ఈ మీటింగ్ నకు మండలంలోని అంబాసిడర్స్ మరియు ప్రభుత్వ స్కూళ్లలో మధ్యాహ్న భోజన




కార్యక్రమంలో పనిచేయు కార్మికులు పాల్గొనడం జరిగినది. ప్రధానంగా గ్రీన్ అంబాసిడర్లు మరియు మధ్యాహ్న భోజనం కార్యక్రమాలు పనిచేయు కార్మికుల సమస్యల పైన చర్చించి ర్యాలీ నిర్వహించడం జరిగినది.గ్రీన్ అంబాసిడర్లకు మరియు మధ్యాహ్న భోజన కార్యక్రమం కార్మికులకు 8వ పే కమిషన్ సిఫారసులను అంగీకరించి వెంటనే 27,600 వేతనాలు పెంచాలి. వెంటనే వారిని పర్మనెంట్ చేయాలి.ప్రతి ఒక్క కార్మికులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలి. వెంటనే వీరిని పంచాయతీ పరిధి నుంచి విముక్తి కల్పించి మరల మండల పరిధిలోకి తీసుకొని వారి బ్యాంకు ఖాతాలకు జీతం జమ చేయాలి. ప్రతి కార్మికులకు కనీసం 10 లక్షల ఉచిత బీమా సౌకర్యం కల్పించాలి. ప్రతి కార్మికులకు రెండు జతల సేఫ్టీ ఇవ్వాలి మొదలగు న్యాయమైన సమస్యలను వెంటనే పరిశీలించి నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ సర్వీస్ వర్కర్స్ యూనియన్ ద్వారా డిమాండ్ చేయడం జరిగినది.తర్వాత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులకు మండల అభివృద్ధి అధికారి వారి ద్వారా వినతిపత్రం సమర్పించడం జరిగినది.

## పప్పు శనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**వ్యవసాయ అధికారి మహబూబ్ భాషా**



**యాడికి మార్చి 20 సూర్య న్యూస్ :** మండలంలోని వేములపాడు పిఎసిఎస్ సొసైటీ లో పప్పు శనగ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలియజేశారు. ప్రభుత్వ మద్దతు ధర రూ. 5650/- క్వింటాలు ధరగా నిర్ణయించడం జరిగిందని, రైతులు పప్పు శనగను కొనుగోలు కేంద్రంలో అమ్మదలచుకుంటే ముందుగా సంబంధిత రైతు సేవా కేంద్రాలలో సిమ్యాప్ లో పేర్లు నమోదు చేసుకోవాలి అని తెలిపారు.పప్పు శనగ కొనుగోలు కేంద్రంలో చేర్చిన తర్వాత వారం రోజుల్లో రైతుల ఖాతాలలో డబ్బు జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కావున మండలంలో పప్పు శనగ సాగుచేసిన రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, దళాలను ఆశ్రయించి మోసపోవద్దని, పప్పు శనగ తేమశాతం 14% ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పొజిషన్ పట్టాల కోసం...
# దళారులను నమ్మవద్దు

**తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, హౌసింగ్ డిఇ ఆదినారాయణ**

**చిప్పగిరి మార్చి 20 సూర్య న్యూస్** పొజిషన్ పట్టా కోసం దళారులను నమ్మి మోసపోవద్దని తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్, హౌసింగ్ డిఈ ఆదినారాయణ ప్రజలకు




తెలిపారు. గురువారం మండలంలోని నంచర్ల గ్రామంలో హౌసింగ్ ఏఈ భవ్య ఆధ్వర్యంలో హౌసింగ్ నిర్మాణ పనులను పరిశీలించారు. అదేవిధంగా నూతన ఇంటి నిర్మాణాల కోసం దరఖాస్తు చేయదలుచుకున్నవారు, స్థలానికి సంబంధించి పొజిషన్ సర్టిఫికెట్, ఆధార్ కార్డ్,రేషన్ కార్డ్ నగలను తీసుకొని గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ ద్వారా ఆన్లైన్లో అప్లై చేయాలని తెలిపారు. నంచర్ల గ్రామంలో పొజిషన్ పట్టా పొందడంపై ఉన్న సమస్యలను హౌసింగ్ డిఇ ఆదినారాయణ కు తెలిపారు. పొజిషన్ పట్టా కోసం అభ్యర్థించుకున్న అర్జీదారుల సమస్యను పరిష్కరించి, లబ్ధిదారులకు తొందరగా పొజిషన్ పట్టా వచ్చే విధంగా చూడాలని డిఈ ఆదినారాయణ మండల తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ ను కోరారు. అదేవిధంగా కుందనగుర్తి గ్రామంలో హౌసింగ్ లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి, నిర్మాణాలు వేగవంతం చేయడానికి లబ్ధిదారులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు భారతి,లక్ష్మి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలి

**: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు మార్చి 20సూర్య న్యూస్ :** రాష్ట్రప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి నిర్దేశించిన లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ నెల 25,26 తేదీల్లో ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ముఖ్యమైన అన్ని శాఖల జిల్లా అధికారులతో అభివృద్ధి కార్యక్రమాల అమలు,పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు.. వ్యవసాయ శాఖ సమీక్షలో భాగంగా ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి ఈ ఏడాది నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ని ఆదేశించారు..వ్యవసాయ యాంత్రీకరణ లో భాగంగా 50 శాతం సబ్సిడీ తో యంత్ర పరికరాలు ఇవ్వడం జరుగుతోందని, మార్చి 31 వ తేది నాటికి గుర్తించిన రైతులకు పరికరాలను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.. విలేజ్ లెవెల్ ఫాం మెషినరీ కింద డ్రోన్స్ మంజూరు చేసేందుకు 40 గ్రూప్ లను ఐడెంటిఫై చేయాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు..ఎరువుల పంపిణీ కి సంబంధించి రైతుల నుండి ఐవీఆర్ఎస్ ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగిందని, వ్యతిరేకత కు సంబంధించిన వివరాలు తీసుకుని సమస్యలే వైనా ఉంటే పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.. సాయిల్ శాంపిల్ టెస్ట్ కు సంబంధించి టెస్ట్ ఫలితాలను వెంటనే ఆన్లైన్ లో అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పశు సంవర్థక శాఖకు



సంబంధించి పెండింగ్ లో ఉన్న గోకులం ల నిర్మాణాలకు మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారిని, డ్వామా పిడిని ఆదేశించారు.. అటవీ శాఖ కు సంబంధించి పచ్చదనాన్ని పెంచడంలో జిల్లా వెనుకబడి ఉందని, జిల్లాలో పచ్చదనాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా అటవీ శాఖ అధికారిని ఆదేశించారు.పరిశ్రమల శాఖకు సంబంధించి విశ్వకర్మ యోజన కింద లబ్దిదారులకు త్వరితగతిన రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. బిసి సంక్షేమ శాఖ సంబంధించిన వసతి గృహాల మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ కు సంబంధించి 24 హాస్టళ్లకు సంబంధించి రూ. 7.89 కోట్లు మంజూరు అయ్యాయని, ఈ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు..సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల్లో మంజూరు అయిన కొత్త టాయిలెట్ ల నిర్మాణాలను కూడా త్వరితగతిన మొదలుపెట్టి పూర్తి



చేయాలని ఆర్డబ్ల్యుఎస్ ఎస్ ఈ ని ఆదేశించారు..ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి రూ. 2.49 కోట్లు మంజూరు అయ్యాయని కలెక్టర్ తెలిపారు..హత్య కేసులకు సంబంధించి, వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించడంలో వేగవంతంగా స్పందించాలని కలెక్టర్ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, డి ఆర్ ఓ ను ఆదేశించారు..పెండింగ్ లో ఉన్న కుటుంబాలకు వెంటనే ఉద్యోగాలు ఇచ్చే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు..ఐసిడిఎస్ కి సంబంధించి 146 అంగన్వాడి సెంటర్ లను సాక్షం అంగన్వాడి కేంద్రాలుగా అప్గ్రేడ్ చేస్తున్న సందర్భంగా నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈని ఆదేశించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, సీపీఓ హిమ ప్రభాకర్ రాజు, కర్నూలు నగర పాలక సంస్థ కమిషనర్ రవీంద్ర బాబు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడ ఫ్లైఓవర్ అండర్ గ్రౌండ్లో...
# అత్యాధునిక మార్కెట్

**ప్రధాన రహదారి వెంబడి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ**

**చిరు వ్యాపారులు,తోపుడు బండ్లకు ప్రత్యేక సౌకర్యాలు**

**సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ,శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ టౌన్ మార్చి 20 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని ఫ్లైఓవర్ అండర్ లో ఉన్న కాళీ స్థలాన్ని బైక్స్ పార్కింగ్, ఫ్రూట్,వెజిటేబుల్ మార్కెట్





ఏర్పాటు చేసి ప్రధాన రహదారి పై ఉన్నటువంటి చిరువ్యాపారులను మార్కెట్ కి తరలించే ప్రయత్నంలో భాగంగా సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డీఎస్పీ రాజశేఖర్ రాజు,ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్,ఇతరత అధికారులతో కలసి స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవు, హౌసింగ్ బోర్డ్ నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు ముఖ్యంగా సాగర్ రోడ్లో విపరీతమైన ట్రాఫిక్ పెరిగి నందువలన వీధి వ్యాపారుల తోపుడు బండ్లతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక తప్పడం లేదు అన్నారు.తోపుడుబండ్ల వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఫ్లైఓవర్ కింద అన్ని సౌకర్యాలతో ప్రత్యేక ఏర్పాట్లు చేసేందుకు నిశ్చయించాం.కొన్నిఖానాలలో డీసీఎంలు,బొలెరోలు,జెసిబి లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాం అన్నారు.మిర్యాలగూడ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా ప్రభుత్వ నిర్ణయానికి సహకరించాలని కోరుతున్నాం.ప్రతి అంశాన్ని రాద్ధాంతం చేయడమే పనిగా ప్రతిపక్షాలు ఉండటం శోచనీయం,విపరీతంగా పెరిగిన పట్టణ ప్రజల సౌకర్యం కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించగా, దానిని తప్పుడు ప్రచారం చేయటం ప్రతిపక్ష పార్టీల విజ్ఞతకే వదిలేస్తున్నాం అన్నారు.మిర్యాలగూడ అభివృద్ధి కోసం అనుభవంతో ఎలాంటి సలహాలు ఇచ్చిన పాటించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, డి.ఎస్.పి,ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్,తదితర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మ దేవస్థానంలో...
# వేలం పాట వాయిదా

**చౌడేపల్లి మార్చి20 సూర్య న్యూస్:** పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో గురువారం 20-03-2025 న నిర్వహించాల్సిన వేలం పాట వాయిదా పడిందని దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ మరియుకార్యనిర్వాహణాధికారి ఏకాంబరం తెలిపారు. 1ఏప్రిల్



2025 నుండి 31 మార్చి 2026 వరకు ఒక సంవత్సర కాల పరిమితిలో వివిధ రకాల లైసెన్స్ లు మంజూరు చేయుటకు రెండవ సారి భహిరంగ వేలం నిర్వహించాలని దేవస్థానం నిర్ణయించినది.ఇందులో భక్తులు సమర్పించుకొను తలనీలాలు సేకరించుకొను హక్కుకు ధరావత్తు ఐదులక్షల రూపాయలు,కొండపైన క్లాక్ రూంనిర్వహించుకొను హక్కు కు ధరావత్తు ఐదులక్షలు,పేపర్ కవర్లు,గుడ్డ బ్యాగులు విక్రహించుకోనే హక్కుకు ధరావత్తు లక్షరూపాయలు,పాదరక్షలు భద్రపరచుకొనే హక్కు ధరావత్తు లక్షరూపాయలు,కొండక్రింద దేవస్తానం ఖాళీప్రదేశం లో దుఖాణాలు ఏర్పాటు చేసుకొనే హక్కు ధరావత్తు లక్షరూపాయలుగా ఉందని,వీటికొరకు వేలం పాటదారులు ఎవరూ ముందుకు రానందున 20-03-2025 శుక్రవారానికి వాయిదా వేయడమైనదని ఈ.ఓ ఏకాంబరం తెలియజేశారు.ఈ వేలం పాటలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చౌడేపల్లి యస్సై నాగేశ్వర్ రావు బందోబస్తు నిర్వహించడమైనది

## గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలు

**ప్రొద్దుటూరు మర్చి 20 సూర్య న్యూస్:** పద్మవిభూషణ్ మెగాస్టార్ పవర్ స్టార్ ఫ్రెండ్స్ సేవాసమితి ఆధ్వర్యంలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలు భాగంగా స్థానిక




శివాలయం దగ్గర లో శ్రీకృష్ణ ఆలయ గోశాలలో రామ్ చరణ్ అభిమానులు గోవులకు చిరుధాన్యాలు ఆకుకూరలు బెల్లం పిండి పదార్థాలు తినిపించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జనసేన అడ్వకేట్ రమేష్ మాట్లాడుతూ చరణ్ బాబు కూడా గోవులు కానీ మూగజీవాల గాని ఎంతో ప్రేమిస్తాడు .మీరు కూడా అటువంటి కార్యక్రమాలు చేస్తే నాకు చాల సంతోషం అని చెప్పినాడు.కావున మెగా అభిమానులు ఈ కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మెగా అభిమానులు రామారావు, మధు చిరు రాయల్, ,షరీఫ్ టైర్లు, బాబురావు, మెడికల్ శ్రీను,ఇమామ్, ,చంద్రధర్, నందా మెగా శ్యామ్, ,సాగర్, చోటు ,ప్రవీణ్,ఢిల్లీ రవి, కేశవ, ,రాజు, చిన్న, సుబ్బరాయుడు,రాము , మెగా ఫ్యామిలీ అభిమానులు పాల్గొన్నారు.

# తూతూ మంత్రంగా లక్కిరెడ్డిపల్లి లో సోషల్ ఆడిట్..!

**రామాపురం మార్చి 20 సూర్య న్యూస్:** లకిరెడ్డిపల్లి మండలం లో ని 2023 మార్చి నుంచి 2024 మార్చి వరకు ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 1638 పనుల గాను 15.80 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి అయితే ఈ పనులు ఏడాది లోపల పూర్తి చేయాలి అయితే పనులు మాత్రం చేసింది కొంత డబ్బులు మాత్రం ఖర్చు పెట్టారు.మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. సామాజిక తనిఖీ సమావేశంలో గ్రామాల వారిగా పిలిచి చేసిన పనులు ఖర్చుపెట్టిన నిధులు గురించి చర్చించారు అయితే ప్రతి గ్రామంలోనూ పనులు తక్కువ చేసి బిల్లులు ఎక్కువ పెట్టుకోవడం అక్రమాలకు పాల్పడినట్లు సామాజిక తనిఖీలు బయటపడ్డాయి ఎక్కువగా ఉద్యానవన శాఖలో అక్రమాలు చోటుచేసుకున్నాయి మామిడి ముక్కలు అందించామని ఉపాధి సిబ్బంది తెలపగా రైతులు మాత్రం మాకు అందించడం లేదు అని చెప్పడం బిల్లులు మాత్రం లక్షల రూపాయలు మార్చినట్లు సామాజిక తనిఖీలు తేరింది ఇలా గ్రామాల వారిగా ప్రతి గ్రామంలోనూ దాదాపు



పది లక్షల పైగా అక్రమంగా బిల్లులు బిల్లులు చేసుకున్నట్లు బట్టబయలు అయింది అంతేకాకుండా 2023 మార్చి నుంచి 20 24 మార్చి వరకు ఆర్థిక సంవత్సరం లో ఉపాధి సిబ్బంది అక్రమాలకు పాల్పడినట్లు సామాజిక తనిఖీలు తేలింది 15కోట్ల రూపాయలు లకు గాను కేవలం 24 వేల రూపాయలు రికవరీ చేశారు . ఈ విషయంపై పూర్తిగా లోతుగా విచారించగా సామాజిక తనిఖీ డీఆర్పీలు అక్రమాలకు పాల్పడినట్లు ఉపాధి సిబ్బంది ద్వారా తెలిసింది అయితే 15 కోట్ల రూపాయలు లో అక్రమాలు చోటు చేసుకోగా దీంట్లో సరైన సామాజిక తనిఖీలు చేపట్టకూడదని ఫీల్డ్ అసిస్టెంట్లు ఒక్కొక్క గ్రామానికి లక్ష యాభై వేల రూపాయలు డిఆర్పి లకు ఇచ్చినట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తెలిపారు ఏది ఏమైనా సామాజిక తనిఖీలు రైతులకు ప్రజలకు న్యాయం జరగలేదని పలువురు తీవ్రంగా ఖండిస్తున్నారు పి.డి వెంకటరత్నం ను అడగ గా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి వారిపైన చర్యలు తీసుకుంటామని పిడి తెలిపారు. అంతేకాకుండా రికవరీతో పాటు ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ టెక్నికల్ అసిస్టెంట్ లకు సోకాస్ నోటీసులు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### నూతన భారతీయ జనతా పార్టీ...
## అధ్యక్షునిగా వద్ది రాజశేఖర్

**యాడికి మార్చి 20 సూర్య న్యూస్** మండలం లోని అధ్యక్ష పదవి ఎన్నిక సమావేశం మాజీ మండల అధ్యక్షుడు చింత చౌడయ్య ఆధ్వర్యంలో విజన్ స్కూల్లో జరిగింది .భారతీయ





జనతా పార్టీ ఆదేశం మేరకు రాష్ట్ర మరియు జిల్లా అధ్యక్షుడు రాజేష్ ఆదేశాలు మేరకు మండల అధ్యక్షుడుని సమావేశం ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగం అంకల్ రెడ్డి. స్టేట్ లీగల్ కన్వీనర్ (న్యాయవాది )పి.వి ప్రతాప్ రెడ్డి మరియు జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మీనారాయణ .రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఓబీసీ మోర్చా( బీసీ రజక కార్పొరేషన్ )వై .రామాంజనేయులు విచ్చేశారు. బిజెపి కార్యకర్తలు బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు, బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని బిజెపి పార్టీ గుర్తిస్తుంది ,అందుకే వద్ది రాజశేఖర్ మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా నియమించారు. తదనంతరం మాజీ చింత చౌడయ్య ను అంకాల రెడ్డి సన్మానించగా ప్రస్తుతం మండల అధ్యక్షునిగా ఎన్నికైన రాజశేఖర్ పివి ప్రతాప్ రెడ్డి సన్మానించగా అలాగే చౌడయ్య మరియు రాజశేఖర్ అంకల్ రెడ్డి ని సింగర్ లక్ష్మీనారాయణ పివి ప్రతాప్ రెడ్డి వై రామాంజనేయులు ని సన్మానించారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు సీనియర్ నాయకులు పూజారి ఆంజనేయులు. జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి బి మురళీకృష్ణ జిల్లా ఓబీసీ మోర్చా ఎగ్జిట్ నాగ శేఖర్ మరియు కృపాకర్. మురళి, జగదీష్ ,చంద్రశేఖర్, వెంకటేష్, నల్లప్ప, మండల ఉపాధ్యక్షులు కంబగిరి రాముడు బూత్ కమిటీ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### దరఖాస్తు చేసిన మూడు నెలల్లోపు
## వ్యవసాయ విద్యుత్ సర్వీసులు ఇవ్వండి

**అసెంబ్లీలో ప్రభుత్వ విప్ కాలవ**



**రాయదుర్గం మార్చి 20 సూర్య న్యూస్** ధరఖాస్తు చేసిన 3నెలల్లోపు ప్రతి రైతుకు కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసులు మంజూరు చేయాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో గురువారం ఆయన మాట్లాడుతూ...తమ నియోజకవర్గంలో విద్యుత్ పై ఆధారపడ్డ వ్యవసాయ రంగం అనేక సమస్యలు ఎదుర్కొం టోందని ఆందోళన వ్యక్తపరిచారు. దరఖాస్తు చేసి ఏడాదిన్నరైనా వ్యవసాయ సర్వీసులు ఇవ్వటంలో తీవ్ర జాప్యం జరుగుతొందన్నారు. వెనుకపడ్డ రాయ దుర్గం ప్రాంతంలో 2015 జనవరి నాటికి 513 మంది ధరకాస్తుదారులు ఎదురు చూస్తుండగా కేవలం 36 మంజూరు చేశారని వివరించారు. 600-700అడుగులలోతు తవ్వినా నీరు పడటం లేదన్నారు. ఒకవేళ ఎవరికైనా నీరు పడ్డా విద్యుత్ సర్వీసులు ఆలస్యం కారణంగా పంటలు వేసుకోలేని పరిస్థితులున్నాయన్నారు. 12 సబ్ స్టేషన్లు మంజూరైన నేటికి పనులు జరగలేదన్నారు. కొత్త విద్యుత్ లైన్ల ఏర్పాటుకు 464 కిలో మీటర్ల కాండేన్సర్ (అల్యూమినియం వైర్) కావాల్సి ఉందన్నారు. త్వరిత గతిని వీటిని మంజూరు చేయడంతో పాటు వ్యవసాయ సర్వీసులు వెంటనే మంజూరుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని విన్నవించారు.

### అక్రమంగా మట్టి తరలింపు పై అడ్డుకుంటే
## దాడి చేస్తారా..?

**ప్రశ్నించిన వారిపై దాడి చేయడం దారుణం**

**సిపిఐ నాయకులు, జర్నలిస్టుల పై దాడి చేయడం బాధాకరం**

**సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్**

**శ్రీ సత్యసాయి బ్యూరో మార్చి 20 సూర్య న్యూస్** జిల్లాలో కూటమి నాయకులు చేస్తున్న అన్యాయాలపై ప్రశ్నించిన సిపిఐ నాయకులు, జర్నలిస్టుల పై రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ



మంత్రి సవితమ్మ,అనుచరులు దాడి చేయడం దారుణమని శ్రీ సత్యసాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ సోమందేపల్లి లో ఇష్టారాజ్యంగా మట్టిని తరలిస్తున్న మంత్రి సవితమ్మ అనుచరులను సిపిఐ నాయకులు ప్రశ్నించడంతో దాడికి దిగడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి నిబంధనలకు విరుద్ధంగా నాయకులు వ్యవహరిస్తున్నారన్నారు. రైల్వే పనులకు అనుమతులు లేకుండా మట్టిని తరలించి కూటమి నాయకులు సొమ్ము చేసుకుంటున్నారన్నారు. అడ్డుకున్న ప్రజాసంఘాల నాయకులను మీడియా ప్రతినిధులపై తిరగబడటం చాలా దారుణం అన్నారు. మంత్రి సవితమ్మ నియోజకవర్గంలోనే ప్రజా సంఘాలకు జర్నలిస్టులకు రక్షణ లేకపోతే ప్రజలకు ఏమి రక్షణ కల్పిస్తారని ప్రశ్నిస్తున్నామన్నారు. దాడి చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## తాగునీటి కొత్త పైపులు ఏర్పాటు

**సమస్యలపై దృష్టి సారిస్తాం:టిడిపి ఉపాధ్యక్షుడు వీరభద్ర**

**వేంపల్లె మార్చి 20సూర్య న్యూస్:** వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తడంతో స్థానిక పంచాయతీ పరిధిలోని ఆయా ప్రాంతాల్లో తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారు. దీంతో గురువారం ప్రియాతోట పరిధిలో నీటి సరఫరా కొత్త పైపులను టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర తన సొంత నిధులతో ఏర్పాటు చేశారు. అలాగే తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని, ఈ విషయాన్ని తమ నేత బిటెక్ రవి దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంతృప్తి మాత్రమే జీవితానికి సంతోషం: జోడాల వెంకట్

**తాళ్ళపూడి మార్చి 20 సూర్య న్యూస్ :** మార్చి 20 అంతర్జాతీయ సంతోష దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం లో ఏ.ఎస్. ఓ జోడాల వెంకట్ మాట్లాడుతూ అంతర్జాతీయ సంతోష దినోత్సవం పుట్టుక దాని పర్యవసానాలు గురించి వివరిస్తూ ప్రపంచంలో పేదరికం, నిరుద్యోగం వంటి ఎన్నో సమస్యలు వున్నాయి వీటిని అధిగమించాలంటే మనిషికి తిండి, ఇల్లు వంటి కనీస సౌకర్యాలు ఉండాలి 1972 సంవత్సరంలో భూటాన్ రాజు జిగ్మే సింగ్యే వాంగ్ చుక్ ఒక దేశ పురోగతిని దాని సంతోషాన్ని బట్టి కొలవాలని, దేశ పురోగతిని ఎంత ఉత్పత్తి చేస్తుందో, ఎంత డబ్బు సంపాదిస్తుందో కాదని అన్నాడు దీనిని గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ (జీఎన్హెచ్) గా ఆయన అభివర్ణించారు ఇందుకోసం భూటాన్ దేశం ప్రజల మానసిక ఆరోగ్యం, సాధారణ ఆరోగ్యం, సమయాన్ని ఎలా గడుపుతారు, ఎక్కడ నివసిస్తున్నారు, విద్య, పర్యావరణం వంటి విషయాల ఆధారంగా ఆనందాన్ని కొలవడానికి ఒక వ్యవస్థను అభివృద్ధి చేసింది. ఇందుకు గాను భూటాన్ ప్రజలు సుమారు 300 ప్రశ్నలకు సమాధానం ఇస్తారు, పురోగతిని కొలవడానికి ప్రతి సంవత్సరం ఫలితాలను పోల్చుతారు. దేశం కోసం నిర్ణయాలు తీసుకోవడానికి ప్రభుత్వం గ్రాస్ నేషనల్ హ్యాపీనెస్ లో ఉన్న ఫలితాలను, ఆలోచనలను ఉపయోగిస్తుంది ఇతర ప్రదేశాలు ఈ రకమైన నివేదిక లాంటి సారూప్యముతో వెర్షన్లను ఉపయోగిస్తాన్నారు. కెనడాలోని విక్టోరియా నగరం, అమెరికా లోని సియాటెల్, వెర్మాంట్ రాష్ట్రం ఇలాంటి వ్యవస్థను పెట్టుకున్నారు అంతర్జాతీయ సంతోష దినోత్సవం వెనుక ఉన్న వ్యక్తి జేమ్ ఇలియన్ అనే ఐక్యరాజ్యసమితి సలహాదారు సంతోషాన్ని పెంపొందించడానికి అంతర్జాతీయ దినోత్సవం




ఆలోచనను 2011 సంవత్సరంలో సూచించాడు, దానిని 2012లో సెక్రటరీ జనరల్ బాన్ కీ మూన్ ఆమోదించారు 2011 లో, ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ ఒక తీర్మానాన్ని ఆమోదించింది, ఇందులో సంతోషాన్ని "ప్రాథమిక మానవ లక్ష్యం"గా గుర్తించింది "ప్రజలందరి ఆనందం, శ్రేయస్సును ప్రోత్సహించే ఆర్థిక వృద్ధికి మరింత సమ్మిళిత, సమానమైన, సమతుల్య విధానం"కు పిలుపునిచ్చింది 2013లో తొలిసారిగా ఈ దినోత్సవాన్ని నిర్వహించారు సంతోషము ప్రయోజనాలలో కొంతమంది శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం, మానవ ఆరోగ్యానికి కీలకమైనది సంతోషానికి ఒక పరిమితి అంటూ ఉండదు కొందరు ఇతరులకు సహాయం చేయడం ద్వారా సంతోషము ప్రయోజనాలలో కొంతమంది శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం, మానవ ఆరోగ్యానికి కీలకమైనది సంతోషం అనేది వివిధ రూపాల్లో ఉంటుంది. కొందరు ఎదుటివారికి సహాయాన్ని అందించడం ద్వారా సంతోషం పొందుతారు మరి కొందరు వివిధ ప్రాంతాలను చూడటం ద్వారా, ఇంకొందరు పుస్తకాలు చదవటం ద్వారా సంతోషం పొందుతారు. మనిషికి భౌతిక కష్టాలు తీరితేనే సంతోషంగా ఉంటాడు ఏది ఏమైనా అంతర్జాతీయ ఆనంద లేదా సంతోష దినోత్సవం సందర్భంగా మీఆనందాన్ని ఇతరులతో పంచుకోండ అది ఎంత చిన్నదైన సరే మీ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఏదైనా సంతోషకర విషయాన్ని తెలియజేయండి ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకోండి, ప్రోత్సహించుకోండి ఇలా సంతోషకరమైన క్షణాలను ఆస్వాదించండి ఎవరికైన పుట్టినరోజు, పెళ్లి రోజు ఉంటే వారికి శుభాకాంక్షలు తెలియజేయండి మీరు చేసే చిన్న ఆత్మీయ పలకరింపు లేదా ఒక మెసేజ్ ఇంకొకరి మొఖంలో చిరునవ్వుని వెలిగించవచ్చు అని మానవతా జిల్లా బ్లడ్ బ్యాంక్ డైరెక్టర్ మరియు ఏ.ఎస్ ఓ జోడాల వెంకట్ తెలియజేస్తూ మానవునికి సంతృప్తి ముఖ్యం అని ఇది లేకపోతే ఎన్ని ఉన్నా మానవుడికి సంతోషం ఉండదు అని వేరొకరితో పోల్చుకోకూడదు అని అన్నిటికంటే ఆరోగ్యం మాత్రం మన సంతోషానికి నిలువెత్తు నిదర్శనం అని అన్నారు.

## చలివేంద్రం ప్రారంభోత్సవం

**చలివేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి నాయకులు బి ఎం నాదల్**



**రాయదుర్గం మార్చి 20 సూర్య న్యూస్** పట్టణం లోని అఖిలభారత చిరంజీవి యువత గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాల సందర్భంగా అభిమానుల ఆధ్వర్యంలో నేతాజీ రోడ్డు నందు ఘనంగా చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా టిడిపి నాయకులు బి ఎం నాదల్, ప్రెసిడెంట్ హరికృష్ణ, డీటీ గౌతమ్ మొదటి రోజు సందర్భంగా మజ్జిగ వితరణ చేయటం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ ఎండ ప్రభావం ఎక్కువగా ఉంది ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రాకూడదాన్నారు.ఎండల ప్రభావానికి గురి కావడం వల్ల వడదెబ్బ తగిలే అవకాశం ఉందన్నారు.గ్లూకోస్,నిమ్మరసం, వంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. శరీరం డిహైడ్రేషన్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి కోరారు.ఈ కార్యక్రమం నందు అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ సీజ్

**ఆత్రేయపురం మార్చి 20 సూర్య న్యూస్ :** అక్రమ ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ స్వాధీనం పరుచుకుని చీజ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ ఎస్.రాము తెలిపిన



వివరాలు ప్రకారం అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేశామన్నారు. ఆత్రేయపురం మండలం నార్కెడి మిల్లి గ్రామ శివారుణ వద్ద అర్ధరాత్రి సమయంలో ఇసుకను లోడ్ చేసి తరలిస్తుండగా ట్రాక్టరు ను, అందులో ఉన్న ఒక యూనిట్ ఇసుకను స్వాధీనం చేసుకున్నామన్నారు, అనంతరం వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

**మిర్యాలగూడ టౌన్ మార్చి 20 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి ఒక్క పేద ప్రజలకు వరమైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 8 వ వార్డుకి చెందిన ఈకల రాజమ్మ భర్త వెంకన్న కి,8 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అంగోతు చక్రీ నాయక్ చేతుల మీదగా అందజేయడం జరిగింది.




## ఘనంగా ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం

**హిందూపురం మార్చి 20 సూర్య న్యూస్** ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 20న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఐ డి ఏ ఆధ్వర్యంలో జిల్లా




ఆస్పత్రిలో ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సంవత్సరం ప్రపంచ నోటి ఆరోగ్య దినోత్సవం యొక్క థీమ్ సంతోషకరమైన నోరు, ఒక సంతోషకరమైన మనస్సు, ఇది నోటి ఆరోగ్యం, మానసిక శ్రేయస్సు మధ్య సంక్లిష్ట సంబంధాన్ని హైలైట్ చేస్తుంది. ఆరోగ్యకరమైన నోరు ఆత్మగౌరవాన్ని పెంచుతుంది. ఆరోగ్యకరమైన, నమ్మకంగా ఉండే చిరునవ్వు మొత్తం మానసిక శ్రేయస్సు , జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది. నోటి ఆరోగ్యం ,మానసిక శ్రేయస్సు మధ్య సంబంధాన్ని కాదనలేనిది, మంచి నోటి ఆరోగ్య అలవాట్లకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా , క్రమం తప్పకుండా దంత సంరక్షణ పొందడం ద్వారా, వ్యక్తులు వారి మొత్తం మానసిక ఆరోగ్యాన్ని , జీవన నాణ్యతను మెరుగుపరచుకోవచ్చు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ శ్రీ సత్యసాయి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా అధ్యక్షులు దంత సర్జన్ డాక్టర్ భూపాలం విజయ్ బాబు మాట్లాడుతూ మంచి నోటి ఆరోగ్య అలవాట్లను పాటించడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది, క్రమం తప్పకుండా బ్రషింగ్, ఫ్లాసింగ్ , దంత తనిఖీలు నోటి ఆరోగ్యానికి సంబంధించిన ఒత్తిడి , ఆందోళనను తగ్గించడంలో సహాయపడతాయి, ఏవైనా చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా చూసుకోవాలి, తద్వారా సమస్యను నివారించవచ్చన్నారు.ఐ డి ఏ, డి హెచ్ హిందూపురం దంత సర్జన్లు డాక్టర్ విజయ్ బాబు, డాక్టర్ బాబా ఫక్రుద్దీన్ మరియు డాక్టర్ అపర్ణ డి ఈ ఐ సి, డిహెచ్ , హిందూపూర్‌లో దంత ఆరోగ్య పరీక్షలు, నోటి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, ఉచిత టూత్ పేస్ట్ , టూత్ బ్రష్ పంపిణీ ,అవసరమైన వారికి ఉచిత దంతాల తయారీ కోసం ముద్రలు తీసుకున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెడట్రీషియన్ డాక్టర్ ప్రేమ్ కుమార్ డి ఈ ఐ, డెంటూ టెక్నీషియన్స్ లోకేష్ చైతన్య లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎవరైనా ...చూశారా ఎప్పుడైనా.!

**ప్రధాన రహదారిలో పెరిగిపోతున్న ముళ్లకంప చెట్టు**

**రుద్రవరం మార్చి 20 సూర్య న్యూస్** ప్రతి గ్రామంలో స్వచ్ఛతే లక్ష్యంగా చేసుకొని నెలకు ఒకరోజు అధికారులు పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టి స్వచ్ఛత కార్యక్రమాలైనా తడి పొడి చెత్తలను, మురుగు దిబ్బలను, డ్రైనేజీ కాలువల పైన నిర్వహిస్తున్నారు. ఇంత చేస్తున్నప్పటికీ కొన్ని గ్రామాలలో ఇప్పటికీ మురుగు దిబ్బలు, పేడ దిబ్బల నుంచి దుర్వాసన వెదజల్లుతూ ఉండడం ఒక వంతు అయితే ఏకంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ముళ్లపొదలు పెరుగుతూ పోతు స్వచ్ఛత చేస్తున్న మీలో ఎవరైనా..




ఎప్పుడైనా మమ్మల్ని చూశారా అంటూ నవ్వుకుంటున్నాయి. మండల కేంద్రంలోని మేజర్ గ్రామ పంచాయతీ దగ్గర ఉన్న ప్రధాన రహదారి ప్రక్కనే ముళ్ళకంప చెట్టు రోజురోజుకు పెరుగుతూ పెద్ద వృక్షంగా మారుతుంది. ప్రధాన రహదారి వెంట నిత్యం వాహనదారులు, బాట సారులు, వ్యవసాయ కూలీలు , అటు మహానంది కి , ఇటు అహోబిలానికి వెళ్లే భక్తులు ,ముఖ్యంగా ఊరిలో వందలాది మంది విద్యార్థులు నడుచుకుంటూ ఈ ముళ్ళ కంప చెట్టు వద్ద నుంచి వెలుతుంటారు. నిత్యం వేలమంది తిరుగుతూ ఉన్నప్పటికీ ఏ ఒక్కరైనా ఏ ఒక్కరైనా దీనిని చూశారా, చూసి ఇది పెరిగి పెద్దదై పదిమందికి ఉపయోగపడే చెట్టు అనుకుంటున్నారా, పదిమందికి నీడనిచ్చే చెట్టు అనుకుంటున్నారా , స్వచ్ఛతలో ఈ ముళ్ళ కంప చెట్టును అధికారులు ఎందుకు గుర్తించలేకపోతున్నారంటూ గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మొక్కై వంగనిది మానై వంగునా అన్న సామతి అందరికీ తెలిసిందే మరి నిర్లక్ష్యం ఎందుకు ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కదశలోనే ఉన్న ఈ ముళ్ళకంపను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# మాజీ సైనికునికి ఘనంగా నివాళులు

**ప్రొద్దుటూరు మర్చి 20 సూర్య న్యూస్:** సైనికులు,మాజీ సైనికులు వీర నారీ మణులు వారి కుటుంబ సభ్యులకు బుధవారం అనారోగ్య కారణాలతో హైదరాబాద్ లోని



బసవతారకం ఆసుపత్రిలో కడప జిల్లా సైనిక సంఘం అధ్యక్షుడు కె లక్ష్మినారాయణ తుది శ్వాస విడిచారు.ఆయన పార్థివ దేహానికి గురువారం ఆయన స్వగ్రుహము కాగితాలపెంట కడప నందు డిఫెన్స్ ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ ప్రొద్దుటూరు డివిజన్ తరఫున నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను వోదార్చి వారికి చట్టప్రకారం ప్రభుత్వం తరపున రావలసిన ఆర్థిక , వైద్య,సామాజిక పరమైన ప్రయోజనాలు కలిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సీ నారాయణరెడ్డి,అధ్యక్షుడు నేట్ల బాల వీరా రెడ్డి,సెక్రటరీ పి శంకర్ రెడ్డి మరియు మాజీ సైనికులు పాల్గొన్నారు.

### అభివృద్ధిలో భాగంగా సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మించిన

# తెదేపా నాయకులకు బిల్లులను చెల్లించండి

**- తెదేపా మైనారిటీ నాయకుడు అబ్దుల్ సుభాన్**

**ఇప్పటికైనా బిల్లులు చెల్లించకపోతే ఇక ఆత్మహత్యలే శరణ్యం**

**హొళగుంద మార్చ్ 20 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీ గత హయాంలో 2018 నందు గ్రామ అభివృద్ధిలో భాగంగా మండల కేంద్రంలో పలు కాలనీలలో తమవంతుగా





సిసి రోడ్లను వేసి నాటి నుండి నేటి వరకు ఇంతవరకు బిల్లులు అందక ఇబ్బందులు పడుతు న్నామని, బిల్లులను చెల్లించి తమకు సహకరించాలని మండల మైనారిటీ తెదేపా నాయకులు అబ్దుల్ సుభాన్ తదితరులు అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమన్వయ సమావేశంలో ఆయన తెదేపా యువ నాయకుడు గిరిమల్లేష్ గౌడ్ కు విన్నవించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గిరి మల్లేష్ గౌడ్ కు మండల మైనార్టీ నాయకుడు అబ్దుల్ సుభాన్ తదితరులు తమ గోడును ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తాము గతంలో పార్టీలో క్రియాశీలకంగా పని చేసి గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తూ గతంలో 2018 నందు పలు కాలనీలా అభివృద్ధి కోసం సిసి రోడ్లను డ్రైనేజీలను వేశామని నాటినుండి ఇప్పటిదాకా ఏడు సంవత్సరాలు గడిచినా కూడా తమకు ప్రభుత్వం బిల్లులను అందుకోలేదని దీంతో తాము వడ్డీలు కట్టలేక, నానా తిప్పలు పడుతున్నామని ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమను ఆదుకోకపోతే ఇక ఆత్మహత్యలే శరణ్యమని తెలిపారు. అంతేకాకుండా ఏడు సంవత్సరాల పైబడిన కూడా ఒక రూపాయి కూడా చేసిన పనులకు బిల్లులు రాలేదని గతంలో దీనిపై గత వైకాపా ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నవించినా కూడా ఫలితం లేకపోయిందని, అయితే ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నాయకులు కార్యకర్తలు పడుతున్న ఇబ్బందులను వెంటనే తీరుస్తామని హామీ ఇచ్చారని ,ఈ హామీలో భాగంగానే ప్రస్తుతం ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న నాయకులకు ఈ బిల్లులను చెల్లించి వారికి ఊరటను కలిగించాలని ఆయన అన్నారు. అయితే దీనికి స్పందించిన ఆలూరు తెదేపా యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ తాము కూడా ఈ విషయంపై అధిష్టానానికి తెలియజేశామని, అంతేకాకుండా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసిన బుధవారం గ్రీవెన్స్ నందు ఈ విషయాన్ని అర్జీ రూపంలో అందజేస్తే, వాటిని అధిష్టానానికి మరియు సంబంధిత శాఖలకు పంపి, సీసీ రోడ్లు వేసి పనులు చేసిన నాయకులకు బిల్లులు అందించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో వైకాపా ప్రభుత్వం సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించిన తమకు వడ్డీ సమేతంగా బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని అయితే ప్రస్తుత ప్రభుత్వం నాయకుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే విలువలు చెల్లించేలా చర్యలు చేపట్టగలరని తెదేపా నాయకులు పంపాపతి, ఆదాం, మోయిన్, తదితరులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## పంచాయతీ సెక్రెటరీలకు పని భారం తగ్గించాలి

**హలహర్వి మార్చి 20సూర్య న్యూస్ :** పని భారం తగ్గించాలని పంచాయతీ సెక్రెటరీ అన్నారు.గురువారం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో వరలక్ష్మి వినితి



పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల మాట్లాడుతూ గ్రామ సచివాలయం ద్వారా హౌస్ ఓల్డ్ జియో టాకింగ్,మిస్సింగ్ సిటిజెన్ సర్వే,ఎన్ పి సి బ్యాంకు లింక్ సర్వే,ఇలా అనేక 34 రకాల సర్వేల ద్వారా ఇంటింటికి వెళ్లి పని ఒత్తిడి వలన మానిసిక ఒత్తిడికి గురవుతు వివిధ రకాలైనటువంటి త్రీవమైన అనారోగ్యానికి గురవుతుమన్నారు.పంచాయతీ కార్యదర్శిలు పై పెడుతున్న అధికం పని భారం,పని ఒత్తిడి నుంచి ఉపశమనం కల్పించేలా తగు చర్యలు ప్రభుత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుఓపిర్ డి రామాంజనేయులు,పంచాయతీ సెక్రెటరీలు ఈరన్న, శ్రీనివాసులు,నిరంజన్ కుమార్, ఓం ప్రకాష్,మంజునాథ,హరి బాబూ, రామాంజ నేయులు, అజీజ్,వెంకటేష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### డొక్కా సీతమ్మ ఉత్తమ సేవా పురస్కారం

# అందుకున్న యువజంట

**ఆత్రేయపురం మార్చి 20సూర్య న్యూస్ :** ఉత్తమ సేవా పుష్కరాన్ని యువజంట అందుకున్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి






గ్రామానికి చెందిన ఇంద్రజాలికుల ఫిజియోథెరపిస్టు మోహిత్ సీతలు వారి కల్యాణానికి ముందు 100 రోజుల సేవా కార్యక్రమాలు చేపట్టారు. మంచి సేవా కార్యక్రమాలు చేపడుతున్న యువ జంటను, డొక్కా సీతమ్మ సేవాసమితి వారు డొక్కా సీతమ్మ ఉత్తమ సేవ పురస్కారంతో స్థానిక మ్యాజిక్ హౌస్ లో అవార్డుతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకురాలు పిల్లా నాగ శ్రీదేవి, కన్వీనర్ వల్లెం రాజేష్,సభ్యులు పిల్లా శేషారత్నం,తొగరు ఉదయ్ లు పాల్గొని యువ జంట ను అభినందించారు.

### మంత్రి సవితమ్మ సహకారంతో కుట్టు మిషన్ల ట్రైనింగ్ కొరకు

# దరఖాస్తుదారులకు దగ్గరుండి దరఖాస్తు చేస్తున్న...

## పెనుకొండ పట్టణ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్, మాజీ ఎంపీటీసీ రమణమ్మ

**పెనుకొండ మార్చి 20 సూర్య న్యూస్** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని సచివాలయం నందు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ , సూచనల మేరకు కూటమి ప్రభుత్వం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రకటించిన విధంగా కుట్టు మిషన్లు ట్రైనింగ్ ప్రోగ్రాం, ఉచిత కుట్టు మిషన్లు కొరకు దరఖాస్తులను పెనుకొండ సచివాలయం లో వెల్ఫేర్ ఆఫీసర్ , సచివాలయ డిజిటల్ అసిస్టెంట్స్, దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. అదేవిధంగా అర్హులైన వారు సచివాలయాల్లో నమోదు చేసుకోవాలని ఇందుకు దరఖాస్తు అప్లికేషన్లు బీసీలు ఆర్థికంగా వెనుకబడిన ఓసీలు, ఈ కుట్టు మిషన్ల ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు దరఖాస్తులను నమోదు చేసుకోవాలని నాయకులు పిలుపునిచ్చారు.ట్రైనింగ్ చేసుకోవడానికి దరఖాస్తు చేసుకునేకి 22/03/25 తేదీ వరకు వెసులుబాటు ఉందని ఈ అవకాశాల్ని పట్టణ ప్రజలు సద్వినియోగం



చేసుకోవాలని రాష్ట్ర బీసీ%అ% చేనేత జౌళి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఆదేశాల మేరకు, పెనుకొండ టిడిపి నాయకులు పట్టణ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్, ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు యాదవ్, మహిళా అధ్యక్షురాలు మాజీ ఎంపీటీసీ రమణమ్మ, నాయకులు అరుణ, లక్ష్మి దేవమ్మ, పులుగూర శ్రీనివాసులు, కురుబ నంజుండ, గోపాల్, తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సినీ హీరో డాక్టరు మంచు మోహన్ బాబు

# జన్మదిన వేడుకలు

**హిందూపురం మార్చి 20 సూర్య న్యూస్** ప్రముఖ సినీ హీరో డాక్టరు మంచు మోహన్ బాబు జన్మ దినం వేడుకలు బుధవారం రాత్రి తిరుపతిలోని తమ విద్యా సంస్థలలో



నిరాడంబరంగా జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం సింగర్ గాజుల శ్రీనివాసులు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శీను మాట్లాడుతూ తనకు ఊహ తెలిసినప్పుడు నుంచి పద్మశ్రీ, డా :మోహన్ బాబుకు వీరాభిమాని యని మరియు గాయకుడు, ఆయన సినిమా ల్లోని డైలాగ్లు చెబుతూ ఆయన ఇంటి పేరుని తన మంచు మ్యూజిక్ మెలో డీస్ బ్యానర్ గా చేసుకొని హిందూపురం ప్రాంతంలో అన్ని కార్యక్రమాలకు సంగీత విభావరి చేసుకుంటూ జీవనం సాగిస్తూ వున్నానని నఅన్నారు. తిరుపతిలో మోహన్ బాబు యూనివర్సిటీలో శ్రీనివాస్ గారి కుమార్తె చదువుకి సహాయం చేస్తున్నారని అందుకు మోహన బాబుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని పేర్కొన్నారు. మార్చ్ 19న మోహన్‌బాబు పుట్టినరోజు మరియు తన పుట్టినరోజు మార్చ్ నెలలో కాబట్టి అన్నకు పుట్టిన రోజున తన పుట్టినరోజు యని విమ్రమంగా తెలిపారు.వైజాగ్,విజయనగరం, కాకినాడ, గుంటూరు జిల్లాల నుంచి మోహన్ బాబు అభిమానుల సమక్షంలో పాటలు పాడి కేక్ కట్ చేసి మోహన్ బాబు కు, నాకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి మోహన్ బాబు అభిమానులు, సినీ నటులు, గాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఖైదీలకు అన్ని వసతులు సక్రమంగా ఉండాలి

**జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్**

**ధర్మవరం మార్చి 20 సూర్య న్యూస్ :** పట్టణం లో సబ్ జైలు ఖైదీలకు అన్ని వసతులు సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అనంతపురం జిల్లా న్యాయ సేవాధికారి



సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ధర్మవరం పట్టణంలోని సబ్ జైలును ఆకస్మికంగా తనిఖీ చేశారు. తదుపరి వారు ఖైదీలు ఉండు గదులను, వంట గదులను, పరిసర ప్రాంతాలను వారు పరిశీలించారు. అనంతరం ఖైదీలతో కాసేపు మాట్లాడుతూ మీకు ఎవరికైనా న్యాయవాదని పెట్టుకునే సోమత లేనియెడల ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామని అటువంటి వారు మీ జైలు సూపర్డెంట్ బ్రహ్మారెడ్డికి సమాచారం ఇవ్వాలని తెలిపారు.మీ సమస్యలు ఏమైనా ఉన్న యెడల నేరుగా గాని, సబ్ జైల్ సూపర్డెంట్ గాని తెలుపవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నూర్ మొహమ్మద్ బాలసుందరి, జైలు సూపర్డెంట్ బ్రహ్మారెడ్డి, జైలు సిబ్బంది,పి ఎల్ వి షామీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

### సర్వేనెంబర్ 650-2 లో డూప్లికేట్ పట్టాలు చేయించుకుని

### నిర్మాణాలు చేపడుతున్న వారిపై 420 కేసులు

# నమోదు చెయ్యాలి

**సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు**



**ధర్మవరం మార్చి 20 సూర్య న్యూస్** పట్టణం లో తాసిల్దార్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేసి ఎమ్మార్వో గారిని కలిసి విన్నవించడం. సర్వేనెంబర్ 650-2 ప్లంబర్స్ కార్మికులు న్యాయం చేయాలి, అని ఎవరైతే అనర్హులు దొంగ పట్టాలు చేయించు కున్నారో వారి పట్టాలు తొలగించి అర్హులైన ప్లంబర్ కార్మికుల కు న్యాయం చెయ్యక పొతే సోమవారం 24 వ తేది న భూ ఆక్రమణ జరిగిన స్థలం లో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పోలా లక్ష్మీనారాయణ,ప్లంబర్ అసోసియేషన్ నాయకులు అధ్యక్షులు రాజు కార్యదర్శి లక్ష్మీనారాయణ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు తాజ్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**హిందూపురం మార్చి 20 సూర్య న్యూస్** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా దినోత్సవం పక్షోత్సవం లో భాగంగా గురువారం మోడల్ కాలనీ నందు ఓంకార సమైక్య గ్రూప్ ,మదర్ తెరిసా మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్



డి .ఈ .రమేష్ అతిథిగా సెంట్రల్ సీట్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి , బీసీ సెల్ కన్వీనర్ దుర్గా నవీన్,వార్డ్ కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి ,దుర్గా మంజుల ,రహమత్ బి ,రాధమ్మ ,జిల్లా మహిళా సంఘాల అధ్యక్షులు విజయలక్ష్మి ,డీఎంసీ గంగులయ్య పాల్గొన్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుండాలని దేశ ఆర్థిక బడ్జెట్ను ప్రవేశపెట్టిన గౌరవ ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ని ఆదర్శంగా తీసుకొని మనం కూడా మన ఇంటి ఆర్థిక వ్యవస్థను మెరుగుపరచుకొని తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు పొదుపు సంఘాల్లో ద్వారా వచ్చే లబ్ధిని సక్రమంగా వినియోగించుకొని అభివృద్ధిలోకి రావాలని తెలియజేశారు ,అనంతరం మహిళలకు పారిశుద్ధ కార్మికరాలకు శాలువాతో సత్కరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సి ఓ లు వరలక్ష్మి, తౌవ్ సిఫ్, పరంజ్యోతి, గంగరత్నమ్మ,పట్టణ సమైక్య ఓబివిజయలక్ష్మి, సరస్వత, ఆర్ పి నాగలక్ష్మి, స్వప్న, సుమతి, సుజాత,లక్ష్మి,రాధా,వేణి,బంతి లత,నర్మద, నాయకులు రవి, చంద్రాయుడు, దస్తగిరి, అరుణమ్మ, సెక్రటరీలు శిల్ప, వరలక్ష్మి, అంబిక, మంజు, వినయ్ మరియు స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకోండి

**ప్రభుత్వానికి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి విజ్ఞప్తి**

**గత ఎమ్మెల్యే కమిషన్ల కోసం బకాయిలు నిలిపివేశారు**

**బకాయిలు చెల్లించి, భూమిని సద్వినియోగం చేసుకోవాలి**



**నెల్లూరు/ కోవూరు మార్చి 20 సూర్య న్యూస్** కోవూరులో 124 ఎకరాల్లో ఉన్న షుగర్ ఫ్యాక్టరీలో పనిచేసిన కార్మికులకు ఆదుకోవాల్సిన అవసరం ఉందని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. గురువారం అసెంబ్లీలో ఆమె కోవూరు షుగర్ ఫ్యాక్టరీ అంశంపై మాట్లాడారు. షుగర్ ఫ్యాక్టరీ కార్మికులను ఆదుకుని, వారికి రావాల్సిన బకాయిలు చెల్లించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కోవూరు షుగర్ ఫ్యాక్టరీలో గతంలో మూడు వేల మంది కార్మికులు పనిచేసేవారన్నారు. వారిలో చాలామంది ఇప్పటికే మరణించారని చెప్పారు. పనిచేసిన కార్మికుల జీతాల బకాయిలు రూ.20 కోట్ల వరకు ఉన్నాయన్నారు. ఆరు సార్లు ఎమ్మెల్యే అని చెప్పుకుతిరిగే మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి కమిషన్ల కోసం కార్మికుల బకాయిలు చెల్లించుకుండా నిలిపివేశారని ధ్వజమెత్తారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కార్మికుల బకాయిలు చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు. అదేవిధంగా 124 ఎకరాల షుగర్ ఫ్యాక్టరీ భూములను సద్వినియోగం చేసుకుని ఆదాయం పెంచుకునే వీలుందని, ఇప్పటికే ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తెచ్చామన్నారు. కోవూరు నియోజకవర్గంలోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో వేలాది ఎకరాల భూమి అందుబాటులో ఉందని, ఇందులో సరైన మౌలిక సదుపాయాలు లేక కంపెనీలు సరిగా రావడం లేదన్నారు. సెజ్‌లో సదుపాయాలు కల్పిస్తే పరిశ్రమలు తరలివచ్చి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుతాయని, ప్రభుత్వం ఈ అంశాలపై దృష్టి సారించి సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

## అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి ప్రభుత్వం కృషి - సిడి పి ఓ శశికళ

**ఆలూరు (రూరల్) మార్చి20 సూర్య న్యూస్:** అంగన్వాడీల బలోపేతం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఇందులో భాగంగానే చిన్నారులను గుర్తించి అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు కృషి చేయాలని ఆలూరు సిడి పి ఓ శశికళ సూచించారు.పోషణ్ భీ పడాయి భీ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఆలూరు ప్రాజెక్ట్ పరిధిలో 176 అంగన్వాడి కేంద్రాల సిబ్బంది కి శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. 0 - 3 సంవత్సరాల పిల్లలకు



నవచేతన 3 - 6 సం పిల్లలకు ఆధర్ శీల కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.శిక్షణ పొందిన సూపర్ వైజర్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పలు మండలాల సూపర్వైజర్లు శిభారాణి , అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన మండల కన్వీనర్ గజేంద్ర, వైసిపి నాయకులు







**సోమందేపల్లి మార్చి 20 సూర్య న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం మాజీ మంత్రి వైసిపి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వీ ఉషశ్రీ చరణ్ తో పాటు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జగన్ రెడ్డిని ఆప్యాయంగా పలకరించి సోమందేపల్లి మండలం ప్రజా సమస్యలపై మాజీ సీఎం జగన్ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. జగన్ రెడ్డిని కలిసిన వారిలో సోమందేపల్లి మండల కన్వీనర్ గజేంద్ర, గుడిపల్లి కళ్యాణ్,ఎంపీటీసీ సాయిరాం, వార్డు మెంబర్ మురళి, బూత్ కమిటీ అధ్యక్షులు గుళూరు రమేష్, దేవాంగం ప్రసాద్,కురుబ రామాంజనేయులు, కురుబ కిష్టా, సూర్య ప్ర తాప రెడ్డి, వైసీపీనాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానవ హక్కుల చట్టాలపై ప్రతి ఒక్కరు
# అవగాహన కలిగి ఉండాలి

**మానవ హక్కుల ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్, బొడ్డపాటి దాసు**

**తూర్పుగోదావరి/గోకవరం మార్చి 20 సూర్య న్యూస్:** హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సమాచార హక్కు సంఘ ఆధ్వర్యంలో నిర్వహించిన మానవ హక్కుల అవగాహన సదస్సు ను గోకవరం వెలుగు కార్యాలయంలో మానవ హక్కుల ఫౌండేషన్ మరియు సమాచార హక్కు సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిన రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మానవ హక్కుల ఫౌండేషన్ వ్యవస్థాపకులు జాతీయ అధ్యక్షులు డాక్టర్ బొడ్డపాటి దాసు,మానవ హక్కుల సంఘ జాతీయ అధ్యక్షులు, డాక్టర్ సిహెచ్, సుమిత్రానందన్, మానవహక్కుల ఫౌండేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ కే ఇందిర, మానవ హక్కుల ఫౌండేషన్ జాతీయ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఝాన్సీ ముఖ్య అతిధులుగా హాజరై వివిధ హక్కుల చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగం ప్రతి మానవునికి హక్కు కల్పించిందని అటువంటి హక్కులపై మనం అవగాహన కల్పించుకోవడం ఎంతో అవసరమని సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు మహిళలు పట్ల విపక్ష వంటి అనేక అంశాలపై వారు ప్రసంగించారు. మహిళల పట్ల జరుగుతున్న వివక్ష సమాజంలో మన పాత్ర ఏంటి అనే అంశాలపై అవగాహన సదస్సులో వివరించారు. అదేవిధంగా ప్రతి ఒక్కరు మానవ హక్కులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి చట్టానికి లోబడి మసలాలని కోరారు. ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులతో పాటు డ్వాక్రా మహిళలు యువజన సంఘాల ప్రతినిధులు ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు హాజరుకాగా మానవ హక్కుల ఫౌండేషన్ సమాచార హక్కు సంఘం రాజానగరం నియోజకవర్గ కన్వీనర్ గా ప్రముఖ స్వతంత్ర ఛానల్ రిపోర్టర్ గోకవరం గ్రామానికి చెందిన కరాసు శివరామకృష్ణ, జగ్గంపేట నియోజకవర్గం మానవ హక్కుల మరియు సమాచార హక్కు సంఘం కన్వీనర్ గా రంప ఎర్రం పాలెం గ్రామానికి చెందిన బత్తిన రాజు లను నియమిస్తున్నట్లు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డపాటి దాసు, డాక్టర్ డి సి హెచ్ సుమిత్రానందన్ ప్రకటించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో మానవ హక్కుల ఉల్లంఘన జరిగినట్లు తమ దృష్టికి వస్తే జాతీయ అధ్యక్షులు దృష్టికి తీసుకుని వెళ్లి తద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడి తమ వరకు న్యాయం జర బాధ్యతలకు న్యాయం జరిగేంతవరకు కృషి చేస్తానని బత్తిన రామకృష్ణ తెలిపారు.





## విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన
# ఉపాధ్యాయుని వెంటనే సస్పెండ్ చేయాలి

**విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు**

**ప్యాపిలి మార్చి 20 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని ఏనుగుమర్రి గ్రామం నందు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్రం బోదించే బొజ్జన్న అనే ఒక ఉపాధ్యాయుడు గత రెండు సంవత్సరాలు నుండి విద్యార్థి నుల పట్ల అసభ్యకర మైన పదజాలం వాడుతూ, యూ ట్యూబ్ వీడియోస్ చూపిస్తూ అమ్మాయిలను ముట్టకూడని చోట తాకుతూ 9, 10 తరగతి అమ్మాయిలను టార్గెట్ చేస్తూ బూతులు తిడుతూ తరగతి గదిలో తెల్లగ వున్నా అమ్మాయిలను ఒక పక్క, నల్లగా వున్నా అమ్మాయిలను ఒక పక్క మరియు కులాల వారీగా కూర్చోబెడుతూ అమ్మాయిలను చాలా చిన్న చూపుతో మాట్లాడుతున్నారని తెలిపారు. విసిగిపోయిన అమ్మాయిలు వాళ్ళ తల్లితండ్రులకు చెప్పగా బాలికల తల్లితండ్రులు గుంపులు గుంపులుగా చేరుకొని ఉపాధ్యాయునికి దేహశుద్ధి చేయాలనీ చుస్తే అతను రెండు రోజుల నుండి పాఠశాలకు రాకుండా దాక్కున్నారని ఇలాంటి కిచక ఉపాధ్యాయుని సస్పెండ్ చేసి ఇతనిపై చట్టపరమైన శిక్షలు అమలు చేయాలనీ విద్యార్థుల తల్లితండ్రులు పోలీసు అధికారులను విజ్ఞప్తి చేశారు.



## విద్యార్థినిల తో అసభ్యంగా ప్రవర్తించిన
# ఉపాధ్యాయుడు సస్పెండ్



**ప్యాపిలి మార్చి 20 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ఏనుగుమర్రి గ్రామంలో ఉన్న త పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఎం.బొజ్జన్న సస్పెన్షన్ కి గురయ్యారు అతని మీద అనేక ఆరోపణలు ఎదుర్కొన్న నేపథ్యంలో జడ్పీహెచ్ఎస్ ఏనుగుమర్రి హెడ్మాస్టర్,మండల విద్యాధికారి ఇచ్చినటువంటి నివేదికల ఆధారంగా ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి సామ్యూల్ పాల్ సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈఓ వెంకటేష్ నాయక్ తెలిపారు.

## సికిల్ సెల్ అనీమియాకు ఉచిత పరీక్షలు

**చౌడేపల్లి మార్చి 20సూర్య న్యూస్:** మండలం లోని అన్ని సచివాలయాల పరిధి లో యస్టి జనాబా గల గ్రామాలలో చౌడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో చౌడేపల్లి యస్టి కాలనీ,లద్దిగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో షికారుపాళ్యం లో సికిల్ సెల్ అనీమియా పరిక్షలు ఉచితంగా చేస్తామని డాక్టర్ పవన్ కుమార్,యం.పి.హెచ్.ఈ.ఓ హరినాథ్ లు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాధి కలవారిలో ఎర్రరక్త కణాలు అర్ధచంద్రాకారం లో ఉంటాయి.శరీరానికి సరిపడా ఆక్సిజన్ అందక పోవడం,రక్తహీనత కల్గిఉండటం,ఈ జబ్బును నయం చేయలేము,జీవితాంతము రక్తమార్పిడి చేయడము,మందులు వాడటం చేయాలని,ఈ వ్యాధి నిర్ధారణ ఐన వారికి స్విమ్స్ ఆసుపత్రిలో వ్యాధినిర్దారణ చేసి,ఉచితంగా రక్తమార్పిడి చేసి,మందులు ఇవ్వబడునని,ఈ వ్యాధి లక్షణాలు తరచుగా వ్యాధులురావడం,రోజువారి పనులు చేసుకోకపోవడం,త్వరగా అలసిపోవడం,గుండెదడ వంటివి,వస్తుంటాయి. వీరికి ప్రతినెల ఎన్టీఆర్ భరోసా ద్వారా 10వేల రూపాయలు పెన్షన్ ఇస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో సూపర్ వైజర్స్ రెడ్డెమ్మ, బహుద్దీన్,యం.యల్.హెచ్.పి మంజుల,హెల్త్ అసిస్టెంట్ సుధాకర్,రమణ,స్కూల్ టీచర్లు, ఏ.యన్.యం. రుక్మిణీ,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



# పొలిశెట్టిపాడులో స్కిల్ డెవెలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలి

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి20 సూర్యన్యూస్** ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునేందుకు మైలవరం నియోజకవర్గం పొలిశెట్టిపాడు గ్రామంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కావాలని ఆ గ్రామ యువకులు, మహిళలు పంచాయతీ ఛాంపియన్స్ ను కోరారు. విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) సారధ్యంలో నిర్వహిస్తున్న కేశినేని ఫౌండేషన్ ద్వారా హైదరాబాద్ లోని హైదరాబాద్ జాతీయ గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ సంస్థలో (ఎన్ఐఆర్డిపిఆర్ )లో వికసిత్ పంచాయతీలో భాగంగా సమగ్ర గ్రామాభివృద్ధికి శిక్షణ పొందిన పంచాయతీ ఛాంపియన్స్ ఎన్టీఆర్ జిల్లా ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ ఆధ్వర్యంలో గురువారం తిరువూరు నియోజకవర్గం ఏ కొండూరు మండలం పొలిశెట్టిపాడు గ్రామ ప్రజలు,, డ్వాక్రా సంఘాల మహిళలతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ వాసం మునియ్య అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో గ్రామ ప్రజలతో వారి సమస్యలు తెలుసుకునేందుకు పంచాయతీ చాంపియన్స్ మాట్లాడారు. ఈ సందర్భంగా యువకులు టివి, సెల్ పోన్ రిపేరింగ్ లో శిక్షణ , మహిళలు కుట్టుమిషన్, అల్లికలు నేర్పించే శిక్షణ ఇప్పించే విధంగా స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ కావాలని కోరారు. అదే విధంగా గ్రామంలోని పంచాయతీ కార్యాలయం శిధిలాస్థలో వుందని, దాన్ని ఆధునీకరించాల్సిన అవసరం వుందని ప్రజలు పంచాయతీ ఛాంపియన్స్ దృష్టికి తీసుకువచ్చారు.ఇక గ్రామంలో రోడ్లు, సైడ్ డ్రైన్స్ లేక పడుతున్న ఇబ్బందులను కూడా తెలియజేశారు.అలాగే కొంతమంది నాటు కోళ్ల పెంపకం, సోలార్ డ్రైయర్స్ యూనిట్స్ పై ఆసక్తి చూపించటంతో ఎమ్.ఎస్.ఎమ్.ఈ లోన్స్ ద్వారా ఏ విధంగా ఆ యూనిట్స్ ను ఏర్పాటు చేసుకోవచ్చు అనే అంశం పై పంచాయతీ చాంపియన్స్ అవగాహన కల్పించారు. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ రుణాలను ప్రజలకు ఇప్పించేందుకు చేస్తున్న సహాయ సహకారాలు తెలియచేశారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని జీవితంలో ఎదిగేందుకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు తెలిపిన సమస్యలను డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ నోడల్ అధికారి కె.శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ సర్పంచి బొల్లి శెట్టి చిట్టిబాబు , మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి , గ్రామ పార్టీ అధ్యక్షుడు గోగులమూడి రామ్ ప్రసాద్ రెడ్డి, జిల్లా టిడిపి నాయకులు తుమ్మూరి శ్రీనివాసరెడ్డి , జిల్లా తెలుగు రైతు సంఘం నాయకులు పిన్నమనేని శ్రీనివాసరావు (అబ్బు), మండల బీసీ నాయకులు గణేష్ లతో పాటు గ్రామ ప్రజలు, పంచాయతీ ఛాంపియన్స్ పాల్గొన్నారు.




# టీబీ డ్యామ్‌ను పటిష్ట పరచాలి

**డ్యాంకి కొత్త గేట్లు ఏర్పాటు చేయాలి..వర్షాకాలం వచ్చే నాటికి పనులు పూర్తి చేయాలి**

**ఎల్ ఎల్ సి మాజీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు తప్పెట రామి రెడ్డి, కర్ణాటక రైతు సంఘం నాయకులు ధరూరు పురుషోత్తం గౌడ్**

**ఆలూరు (రూరల్) మార్చి 20 సూర్య న్యూస్:** తుంగ భద్ర డ్యాం కు కొత్త గేట్లు ఏర్పాటు చేసి డ్యాం ను పటిష్ట పరచాలని ఎల్ ఎల్ సి మాజీ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షులు తప్పెట రామి రెడ్డి, కర్ణాటక రైతు సంఘం నాయకులు ధరూరు పురుషోత్తం గౌడ డ్యాం అధికార్లకు సూచించారు. గురువారం టీబీ డ్యాం షటర్లను వారు పరిశీలించారు.గత ఏడాది ఆగస్టు నెలలో కొట్టుకుపోయిన 19వ గేటును దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త చర్యగా ప్రాజెక్ట్‌కి కొత్త గేట్‌లను ఏర్పాటు చేయాలన్నారు.45 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన గేట్లు సందిగ్ధ స్థితిలో ఉన్నాయన్నారు.డ్యాం అన్ని గేట్‌లను మార్చడానికి నిపుణుల కమిటీ కూడా సూచించిందన్నారు.మార్చిలో గేట్ల బిగింపు పనులు చేపట్టి, వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు మే నాటికి పనులు పూర్తి చేసేందుకు వీలుగా వెంటనే సమస్యను పరిష్కరించి టెండర్లు పిలవాలని బోర్డు అధికార్లను కోరారు. నీటి అవసరాలను తీర్చడానికి రిజర్వాయర్‌లో ఉంచాల్సిన 5 టీఎం సి నీటిని డెడ్ స్టోరేజీగా ఉంచాలన్నారు.బోర్డు సిఫార్సుల ప్రకారం పావగడ నీటి స్కీం మరియు ఇతరస్థాయిలో దిగువన ఉన్నాయన్నారు. కర్ణాటక రైతులు ఎక్కడ పడితే అక్కడ లిఫ్ట్ లు ఏర్పాటు చేసుకొని నీటిని మల్లించు కుంటున్నారాన్నారు. దీంతో డ్యాం పై ఆధారపడిన ఆంధ్ర రైతులు,ప్రజలు తాగునీటి పథకాలపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.ఈ విషయంలో అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అందుకు అవసరమైన చర్యలు అధికార్లు చేపట్టాలన్నారు.హగరి వరదలు వస్తే రూ.400 కోట్లు ఇస్తానని చెప్పి దాని గురించి పట్టించుకునే వారే లేరన్నారు.గేట్లు రిపేర్ చేయాలంటేకనీసంరెండేళ్లుపడుతుందన్నారు.ఈ విషయం పై పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.ఈ విషయం పై రెండు రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించి డ్యాం ను పటిష్ట పరచాలని వారు డిమాండ్ చేశారు.



## శ్రీశ్రీశ్రీ ఎలగాలమ్మ తల్లీ జాతర మహోత్సవాల్లో పాల్గొన్న
# కంబాల శ్రీనివాసరావు

**జాతర మహోత్సవలకు 30,000 వేలు రూపాయలు విరాళం**

**తూర్పుగోదావరి /గోకవరం మార్చి 20 సూర్య న్యూస్:** కోరుకొండ మండలం నిడిగట్ల గ్రామంలోని గ్రామదేవత శ్రీశ్రీశ్రీ ఎలగాలమ్మ తల్లి మొదటి వార్షికోత్సవ, జాతర మహోత్సవాల్లో విశ్వహిందూ దర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గురువారం పాల్గొన్నారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు హారతులు పట్టి, పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి జాతర మహోత్సవాలకు కంబాల శ్రీనివాసరావు 30,000 వేలు రూపాయలు విరాళాన్ని కమిటీ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజానగరం, జగ్గంపేట రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో దాదాపు 150 ఆలయాల అభివృద్ధికి కోట్ల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగిందన్నారు. నిరుపేద ప్రజల సంక్షేమ కోసం 18 రకాల ఉచిత సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నమన్నారు.ఈ కార్యక్రమంలో గోకవరం బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, జనసేన జిల్లా కార్యదర్శి మేడిశెట్టి శివరామ్, జిల్లా బీజేపీ ఓబీసీ ట్రెజరీ నెంబర్ పచ్చారి నరసింహ మూర్తి, కోరుకొండ మండల కార్యదర్శి చింతలదేవి కన్నారావు, బీజేపీ యువ నాయకులు ఉంగరాల మణిరత్నం, దేశాల నాగార్జున, దేశాల నరేష్, పసల గణేష్, ప్రగాఢ ప్రభ, ఆలయ కమిటీ సభ్యులు యువత తదితరులు పాల్గొన్నారు.





## సూర్య దేవుడిని తాకిన
# సూర్య కిరణాలు

**పెదపూడి మార్చి 20 సూర్య న్యూస్:** మండలం లోని గొల్లలమామిడాడ లోని శ్రీ ఉషా, పద్మిని, ఛాయా, సౌంజ్ఞ సమేత శ్రీసూర్యనారాయణ స్వామి వారి దివ్య దేవాలయంలో స్వామి అమ్మవార్లను సూర్యకిరణాలు గురువారం ఉదయం తాకాయి. ఈ సందర్భంగా అర్చకులు రేజేటి వెంకట నరశింహాచార్యులు మాట్లాడుతూ మే, సెప్టెంబర్ మాసాలలో ఉత్తరాయణం దక్షిణాయునం కాలంలో సూర్య కిరణాలు స్వామి అమ్మవార్లను ప్రతి సంవత్సరం తాకుతాయని దీనిని భక్తులందరూ మహాత్ భాగ్యదర్శనంగా భావిస్తారని అలాగే స్వామివారికి ఏడు ఆదివారం ఏడు ప్రదక్షిణలు చేయడం వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయిని సంతాన భాగ్యం కలుగుతుందని సంపూర్ణ ఆరోగ్యవంతలవుతారని ఆయన వివరించారు.



## మృత్యుంజయేశ్వర స్వామి...
# హుండీ లెక్కింపు

**చౌడేపల్లి మార్చి 20సూర్య న్యూస్ :** మండల కేంద్రం లో గల పుణ్యక్షేత్రం అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి హుండి లెక్కింపు శుక్రవారం 21 మార్చి 2025న జరుగునని గ్రూపు ఆఫ్ టెంపుల్స్ కార్యనిర్వాహణ అధికారి కమలాకర్ రావు ఒక ప్రకటణ లో తెలియజేశారు.ఈ హుండీ లెక్కింపు సుమారు 52 రోజులకు ఒకసారి నిర్వహిస్తామని,ఈ హుండి లెక్కింపు లో ఇన్స్పెక్టర్ శశికుమార్,హరిప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొంటారని ఆయన తెలియజేశారు.



# ముద్దాయిలు సత్ప్రవర్తనతో మెలగాలి

## ఉపకారాగారాల్లో కులవివక్షకు తావు లేదు

**హిందూపురం మార్చి 20సూర్య న్యూస్ :** జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ కారాగారాల నుండి బయటకు వెళ్లిన తర్వాత సత్ప్రవర్తలతో మెలగాలని జిల్లా న్యాయాధికారి సంస్థ కార్యదర్శి శివప్రసాద్ యాదవ్ సూచించారు.గురువారం స్థానిక ఉపకారాగారాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఉపకారాగార రికార్డులను పరిశీలించారు. అనంతరం ఉపకారాగార అధికారి హనుమన్నతో జైలులో ఉన్న నిందితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా ఏ ఏ కేసుల్లో నిందితులుగా ఉన్నారు, ఎప్పటినుండి కారాగారంలో ఉంటు న్నారు, న్యాయవాదులు ఉన్నారా లేదా అన్న విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కారాగార గదులు, నిత్యావసరాలు తదితర వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షణికావేశంలో తప్పులు చేసి జైళ్లకు వచ్చి ఇక్కడ నుండి వెళ్ళిన తర్వాత సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. తరచూ తప్పులు చేసి జైళ్లకు రావడం వల్ల ఆర్థిక ఇబ్బందులతోపాటు కుటుంబ గౌరవం కూడా దెబ్బతింటుందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ఉండి న్యాయవాదులను ఏర్పాటు చేసుకోలేని నిందితులు వివరాలను తెలియజేస్తే ఉచిత న్యాయ సహాయం అందజేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా కారాగారంలో ఎవరైనా కుల వివక్షత ప్రదర్శిస్తుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కారాగారంలో అందరూ సమానమేనని, ఇక్కడ ఎలాంటి తేడాలు ఉండమన్నారు. అలా ఎవరైనా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు ఆయన హెచ్చరించారు. 18 ఏళ్లలోపు, 70 ఏళ్లు దాటిన నిందితులు ఎవరైనా ఉపకారాగారంలో ఉంటే వెంటనే తెలియజేయా లన్నారు. అనంతరం నిందితులతో వైద్యం, ఆహారం, ఉపకారాగార అధికారుల ప్రవర్తన తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, న్యాయవాదులు సిద్దు, సదాశివరెడ్డి, సంతోషి కుమారి, మురళి, అంజనమ్మ, లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, శారద తదితరులు పాల్గొన్నారు.



## అగాపే ఆశ్రమంలో...

# నిత్యవసరసరుకులు పంపిణీ

**యాడికి మార్చి 20 సూర్య న్యూస్:** మండలంలోని కమలపాడు రోడ్డులో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. 1సంవత్సర




క్రితం పెన్నా కాలేజీ ద్వారా మహాబలిపురానికి ట్రిప్ కు వెళ్ళిన స్టూడెంట్స్ లలో ఇద్దరు స్టూడెంట్స్ పెద్దవడుగూరు మండలం అప్పేచెర్ల శేషారెడ్డి యాడికి మండలం కుందన కోట పెద్దిరాజు సముద్రంలో చనిపోవడం మనకందరికీ తెలిసిందే. వారి స్నేహితులు వీరన్న పల్లె కమలేశ్వర్ మహేష్ రెడ్డి పవన్ కళ్యాణ్ వీరు తమ స్నేహితుల జ్ఞాపకార్థమై అగాపే ఆశ్రమానికి 2 నెలల సరిపడా నిత్యవసర సరుకులు అందజేశారు.ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ మాట్లాడుతూ, సొంత వారి కోసం ఏమీ చేయలేనట్టు వంటి సమాజంలో స్నేహితుల కోసం, ఇంత దాతృత్వం నేనెక్కడ చూడలేదని వారిని ప్రశంసించారు.ఇందు నిమిత్తమై ఆశ్రమంలోని వారంతా వారికి వారి స్నేహానికి కృతజ్ఞతలు తెలిపారు.

### మైనింగ్ శాఖ మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర నాథ్ ను కలిసిన

# ఆలూరు తెదేపా ఇన్చార్జి బి వీర భద్ర గౌడ్

**ఆలూరు (రూరల్) మార్చి 20 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి వీర భద్రగౌడ్ మరియు డిసిసి చైర్మన్ మిక్కినేని వెంకట శివప్రసాద్ లు గురువారం




మంగళగిరిలోని మైనింగ్ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనకు శాలువా పూల మాలలతో ఘనంగా సత్కరించారు. అలాగే ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.అనంతరం ఆలూరు నియోజకవర్గ సమస్యలు కర్ణాటక మద్య%శీ% అరికట్టాలని అలాగే మైనింగ్ సమస్యలను చర్చించారు. ఆలూరు నియోజకవర్గం రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడ్డ ఆలూరు ప్రాంతమని అభివృద్ధికి సహకరించాలని మంత్రిని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు బాబి, తదితరులు పాల్గొన్నారు.

# గేట్ -2025 ర్యాంకుల్లో ఆర్జియూకేటీ ప్రతిభ

### మరింత మంది విద్యార్థులు అర్హత సాధించేందుకు కృషి

### ఆర్జియూకేటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్

**వేంపల్లె మార్చి 20 సూర్య న్యూస్:** గేట్ -2025 ర్యాంకుల్లో ఆర్జియూకేటీ పరిధిలోని నూజివీడు, ఇడుపులపాయ, శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీల విద్యార్థులు ప్రతిభ



చూపినట్లు ఆర్జియూకేటీ రిజిస్ట్రార్, నూజివీడు డైరెక్టర్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ వెల్లడించారు. సుమారు 400 మంది విద్యార్థులు ఐఐటి రూర్కీ నిర్వహించిన గేట్ - 2025 పరిక్షల్లో అధ్భుత ర్యాంకింగ్ సాధించారని, వీరిలో 30 మంది పైగా విద్యార్థులు వెయ్యి లోపు ర్యాంకులు సాధించడం విశేషమైన్నారు. అలాగే నూజివీడు క్యాంపస్ కీ చెందిన అశోక్ అమిరెడ్డి కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో జాతీయ స్థాయి 12వ ర్యాంకు సాధించి, ఆర్జియూకేటీకు గొప్ప ప్రతిష్ట తెచ్చినట్లు కొనియాడారు. ఈ ప్రతిభకు, విజయానికి ప్రధాన కారణంగా యూనివర్సిటీ చేపట్టిన గేట్ -2025 సపోర్ట్ కార్యక్రమం అని సెంట్రల్ లైబ్రరీ కోఆర్డినేటర్, హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ కంపెటేటీవ్ ఎగ్జామ్స్ సెల్ కోఆర్డినేటర్ రామకృష్ణ తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఆర్జియూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం.విజయ కుమార్, రిజిస్ట్రార్ అమరేంద్ర కుమార్ అభినందించారు. పరిక్ష శిక్షణకు తోడ్పిన ఇఐటీపి సెల్ డీన్ పి.శ్యామ్ కీ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వచ్చే విద్యా సంవత్సరం నుండి మరింత మంది విద్యార్థులు గేట్ లో అర్హత సాధించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించనున్నట్లు రిజిస్ట్రార్, నూజివీడు డైరెక్టర్ ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ తెలిపారు.

### న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఘనంగా

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

**విజయవాడ మార్చి 20సూర్య న్యూస్ :** పవిత్ర రంజాన్ మాషా అన్న పురస్కరించుకొని ముస్లిం సోదరులకు న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ కార్యాలయంలో ఘనంగా





ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముస్లిం సంక్షేమ సంస్థ అధ్యక్షుడు ముక్తర్ అలీ పాల్గొనగా న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి సాయి వినయ్ కుమార్ వారిన ముస్లిం సోదరులు షేక్ ఆసిఫ్, ఖలీద్, షబీర్, సమీర్, మీర్జా బేగ్, రసీదా మరికొందరు ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగినది అనంతరం వాళ్ళందరూ పాల్గొని నమాజ్, ఉపవాస విరమణ చేసి పళ్ళను స్వీకరించి పేద విద్యార్థిని విద్యార్థులకు భోజనం అందించినారు ప్రముఖ మీడియా రిపోర్టర్ ఆలీ సత్కరించడం జరిగింది. ముక్తర్ ఆలీ మరికొందరు ముస్లిం సోదరులు మాట్లాడుతూ సంస్థ చేస్తున్న కార్యక్రమాలకి ఎంతో ఆకర్షణవంతులైనాము గత నాలుగు సంవత్సరాలుగా ముస్లిమ్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తుండగా న్యూ జనరేషన్ యూనిటీ ఆర్గనైజేషన్ సంస్థ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా రంజాన్ నెల మాసంలో ఉపవాసాలు ఉంటున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు అందించి కుల మతాలకు అతీతంగా అందరికీ మానవతము ఆదర్శనీయంగా మన దేశ ఐక్యమత్యమే లక్ష్యంగా ముఖ్యంగా విద్యార్థినీ విద్యార్థులు ఆదర్శంగా నిలవాలని మనం ఉన్నత స్థానానికి వెళ్లి కుల మతాలకి అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని దానికి గాను సాయి వినయ్ కుమార్, స్వామి వివేకానంద చెప్పినట్టు ప్రేమ,నిజాయితీ, పవిత్రత ఉండే వారిని ఈ ప్రపంచంలో ఏ శక్తి ఓడించలేదు అన్న మాటలను ఎంతగానో ఆదర్శంగా తీసుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ప్రశంసిస్తూ కార్యక్రమం నిర్వహించిన సంస్థ సభ్యులకు విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసించారు.

# ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలి

### కోరుకొండలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలి

### డిగ్రీ, ఐటిఐ కళాశాలలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని లోకేష్ ని కోరిన ఎమ్మెల్యే బత్తుల...సానుకూలంగా స్పందించిన మంత్రి లోకేష్

**తూర్పుగోదావరి /రాజానగరం మార్చి 20 సూర్య న్యూస్:** విద్యాభివృద్ధికి, విద్యాలయాల ఏర్పాటుకు సహకారం అందించాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ రాష్ట్ర మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని కోరారు. ఈ మేరకు మంత్రి లోకేష్ ని కలిసి ఎమ్మెల్యే బలరామకృష్ణ వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన రోజు నుంచే రాజానగరాన్ని విద్యాసంస్థలకు నిలయంగా మారుస్తానని ఎమ్మెల్యే బలరామకృష్ణ హామీ ఇస్తూ వచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేయకుండా అమరావతి వెళ్లిన ప్రతిసారి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మంత్రి లోకేష్ తో కలిసి తన రాజనగరం నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి అవసరమైన పలు అంశాలను నివేదికల రూపంలో అందిస్తూ వచ్చారు. తాజాగా మరోసారి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో మంత్రి లోకేష్ ని ప్రత్యేకంగా కలిసి.. తమ రాజనగరం నియోజకవర్గంలో విద్యా రంగానికి సంబంధించి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా రాజానగరం నియోజకవర్గానికి ప్రభుత్వం మంజూరు చేసిన పాలిటెక్నిక్ కళాశాల, ఐటిఐ కళాశాలల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటికే అధికారులు ప్రాథమిక నివేదికలను తయారు చేసే అందించిన విషయాన్ని



గుర్తు చేశారు. పాలిటెక్నిక్ , ఐటిఐ కళాశాలలను ఈ విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని మంత్రి లోకేష్ని బత్తుల కోరారు. ఇక రాజానగరం, కోరు కొండ మండలాల్లోని విద్యార్థులు డిగ్రీ వంటి ఉన్నత విద్యను అభ్యసించడానికి రాజమహేంద్రవరం వెళ్లాల్సి వస్తుందన్నారు. రాజానగరం, కోరుకొండ మండలాల్లో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసి తద్వారా ఆయా మండలాల్లోని గ్రామాల విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించడానికి సహకారం అందించాలని మంత్రి లోకేష్ కి విన్నవించారు. దీనికి సంబంధించి ప్రాథమిక నివేదిక ఇప్పటికే అధికారులు ప్రభుత్వానికి అందించిన విషయాన్ని ఎమ్మెల్యే బత్తుల తెలియజేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచే డిగ్రీ కళాశాలలో ప్రారంభించేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజనగరం నియోజకవర్గంలో నాలుగు ప్రభుత్వ జూనియర్ కళాశాలలు మంజూరు చేయాలని మంత్రి లోకేష్ ను ఎమ్మెల్యే కోరారు. ప్రభుత్వ విధానం ప్రకారం ప్రతి మండలంలోనూ ఒకటి కో ఎడ్యుకేషన్ జూనియర్ కళాశాల, మరొకటి ప్రత్యేకంగా బాలికల కోసం జూనియర్ కళాశాల ఏర్పాటు చేయవలసి ఉందన్నారు. రాజానగరంలోని రాజానగరం, శ్రీకృష్ణపట్నం, దివాన్ చెరువు ప్రాంతాల్లో జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ ని అభ్యర్థించారు. కోరుకొండ మండలం గాదరాడ లో జూనియర్ కళాశాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

# ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ ఆధునీకరించాలి

### రైల్లు ఆగేలా చర్యలు తీసుకోవాలి:కాంగ్రెస్ సీనియర్ నేత డా.ఎన్ తులసిరెడ్డి



**వేంపల్లె మార్చి 20 సూర్య న్యూస్ :** చెన్నై-ముంబై రైలు మార్గంలో ఉన్న ఒంటిమిట్ట రైల్వే స్టేషన్ ను ఆధునీకరించాలని, అన్ని రైళ్లను ఆగేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నేత డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. ఒంటిమిట్టలో అతి పురాతనమైన శ్రీకొదండ రామస్వామి దేవాలయం ఉందని, ఒంటిమిట్ట రెండో అయోధ్యగా పేరుగాంచినట్లు తెలిపారు. శ్రీరామ భక్తులు నిత్యం తండోప తండాలుగా వస్తుంటారని, రాష్ట్ర ప్రభుత్వం శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తుందన్నారు. ఒంటిమిట్టలో రైల్వే స్టేషన్ ఉన్నప్పటికీ రైళ్లు ఆగనందున భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ మార్గంలో ప్రతి రోజూ దాదాపు 60 రైళ్లు పోతుంటాయని, కేవలం రెండు రైళ్లు మాత్రమే ఆగుతాయన్నారు. దీనిపై రైల్వే శాఖ, టిటిడి అన్ని రైళ్లను ఆగేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మహిళ ప్రాణాలు రక్షించిన

# పురం పోలీసులు

**హిందూపురం మార్చి 20సూర్య న్యూస్** హిందూపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ మహిళా తన భర్త చనిపోయిన సమయంలో వచ్చిన బీమా సొమ్ము కుటుంబ సభ్యులు తనకు ఇవ్వలేదన్న బాధతో , మనస్థాపం చెందిన ఓ మహిళ రైల్వే ట్రాక్ పై ఆత్మహత్య కు







ప్రయత్నించగా ,హిందూపురం అప్ గ్రేడ్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ప్రాణాల నుండి రక్షించారు. సీఐ. ఆంజనేయులు తెలిపిన వివరాల మేరకు లేపాక్షి కి చెందిన ఓ మహిళ తన భర్త ప్రమాదంలో మరణించినప్పుడు వచ్చిన పరిహారం డబ్బులను వారి కుటుంబ సభ్యులు మొత్తం తీసుకున్నారని అయితే ఆ డబ్బులు తన జీవనోపాధి ఇవ్వాలని కోరగా వారు ఆ డబ్బులు ఇవ్వనందుకు మనస్థాపం చెందిన మహిళ తను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుంది. హిందూపురం రైల్వే స్టేషన్ దగ్గరకు వచ్చి మహిళ తన తల్లికి మొబైల్ లో మెసేజ్ చేసి నేను ఆత్మహత్య చేసుకుంటున్నాను నా గురించి ఎవరు వెతకండి నా బిడ్డ జాగ్రత్త అని మెసేజ్ చేసి సెల్ స్విచ్ ఆఫ్ చేసింది.వెంటనే తల్లి లేపాక్షి పోలీసులును సంప్రదించగా స్టేషన్లో విధులలో ఉన్న కానిస్టేబుల్ సాయి వెంటనే హిందూపూర్ రూరల్ అప్ గ్రేడ్ సిఐ చంద్ర ఆంజనేయులు కి సమాచారం అందించారు.వెంటనే 15 నిమిషాల్లో సెల్ లాస్ట్ సిగ్నల్ ద్వారా రైల్వే ట్రాక్ పైన ఉన్నట్టు గుర్తించి, ఆ ప్రాంతానికి వెళ్లి ఆ మహిళల ప్రాణాలను రక్షించారు.మహిళకు కౌన్సిలింగ్ ఇచ్చి కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు.తమ బిడ్డ ప్రాణాలను కాపాడిన పోలీసులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఓ మహిళా ప్రాణాలను కాపాడిన సిఐ ఆంజనేయులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ రత్న అభినందించారు.

### ఎల్లార్తి హజరత్ షేక్షావలి, శాషావలి తాత దర్గాలను దర్శించుకున్న

# ఆలూరు తెదేపా యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్

**హొళగుంద మార్చి 20 సూర్య న్యూస్:** జిల్లాలోనే ఎంతో విశిష్టతను సంతరించుకున్న ఎల్లార్తి షేక్షావలి శాషావలి తాతల దర్గాలను గురువారం ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్





తనయుడు యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ దర్శించుకుని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఆయనకు దర్గా నిర్వాహకులు షాపీర్, నాయకులు సర్దార్, మహేష్, ఎంపీటీసీ మల్లికార్జున, తదితరులు సాదరంగా పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం ఆయన హజరత్ షేక్షావలి శాషావలి తాతలకు చాదర్ ను సమర్పించి ప్రత్యేక ఫాతిహాలను చదివించి తమ మొక్కుబడులను తీర్చుకుని,స్వామివారి ఆశీస్సులను అందుకున్నారు. దర్గా నిర్వాహకులు షాపీర్, తెదేపా నాయకులు ఆయనకు ఎల్లార్తి హజరత్ షేక్షావలి శాషావలి ల చిత్రపటాన్ని అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని, అలాగే ప్రజలు కార్యకర్తలు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని వెంటనే పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రాజాగౌడ్, జిపి మహబూబ్ బాషా, దర్గా నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండయా సివిల్ సర్వీసెస్ గేమ్స్ జాతీయస్థాయి

# కోకో జట్టుకు ఎంపికైన తులసి



**పెదపూడి మార్చి20 సూర్య న్యూస్:** మండలంలో గొల్లలమామిడాడ ద్వారంపూడి కాశీరత్నం జిల్లా ప్రజా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల లో ఫిజికల్ డైరెక్టర్ గ్రేడ్ 2 గా పని చేస్తున్న కోరుమల్లి తులసి ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ గేమ్స్ జాతీయస్థాయి కోకో జట్టుకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తి వెంకట్ రెడ్డి పాత్రికేయులకు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ నుండి 24వ తేదీ వరకు జరిగే ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ గేమ్స్ మీట్ లో ఆంధ్రప్రదేశ్ తరపున ఖోఖో జట్టుకు ప్రాతినిద్యం వహించనున్నారని ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న లక్షలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు పోటీపడే క్రీడా పోటీలలో నేషనల్ ఖోఖో టీం కు సెలెక్ట్ కావడం చాలా గొప్ప విషయం అని మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతం నుండి వెళ్లి విజయవాడ లో గత సంవత్సరం 11వ నెల 24వ తేదీన జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో ఎంపికయి జాతీయ ఖోఖో జట్టులో స్థానం సంపాదించడం ఆంధ్రప్రదేశ్ మహిళా ఉద్యోగులకే గర్వకారణం ఆయన ప్రశంసించారు. అనంతరం జిల్లా విద్యాశాఖఅధికారి పిల్లి రమేష్, కాకినాడ డివిజన్ డివైఈవో ఎన్. వెంకటేశ్వర రావు, పెదపూడి ఎంఈఓ 1 సత్యనారాయణ, ఎంఈఓ 2 సి వి వి సత్యనారాయణ పేరెంట్స్ కమిటీ ఛైర్ పర్సన్ వల్లు రోషిణి, దాతలు ద్వారంపూడి సుబ్బారెడ్డి (రెడ్డిబాబు మోటార్స్ , కర్ణాటక పౌల్ట్రీ ఫెడరేషన్ వైస్ చైర్మన్, ఆల్ ఇండియా ఫుడ్ కమిటీ మెంబెర్ సత్తి త్రినాథరెడ్డి, శ్రీ కొవ్వూరి రామిరెడ్డి (మురళి), ద్వారంపూడి జగదీశ్వర రెడ్డి, శ్రీ ద్వారంపూడి వెంకట రెడ్డి, శ్రీ ద్వారంపూడి విశ్వనాథరెడ్డి, కూటమి నాయకులు తమలంపూడి శివరామారెడ్డి,జుత్తుక కృష్ణ సూర్యకుమారి దంపతులు, ఆర్.నాగు, జుత్తుక సూరిబాబు మరియు గ్రామ పెద్దలు, పలువురు క్రీడాకారులు తులసి ని అభినందించారు.

## పంతగాని నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో....

# మహర్షి అభ్యుదయ సేవా సంస్థ మాస్ జాబ్ మేళా కార్యక్రమం

**రైల్వే కోడూరు మార్చి 20 సూర్య న్యూస్:** చిట్వేలు మండల కేంద్రంలోని పద్మావతి హై స్కూల్ నందు పంతగాని నరసింహ ప్రసాద్ ఆధ్వర్యంలో మహర్షి అభ్యుదయ సేవా సంస్థ మాస్ సహకారంతో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్ర మానికి రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న యువత దాదాపు 500 మంది పాల్గొని నిరుద్యోగులు తమ అర్హతను బట్టి ఉద్యోగ ఇంటర్వ్యూ లో పాల్గొని ఉద్యోగాలకు అప్లై చేసుకున్నారు దాదాపు 150 మంది నిరుద్యోగులకు ఉద్యోగం నియామక పత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా పంతగానే నరసింహ ప్రసాద్ మాట్లాడుతూ రైల్వే కోడూరు లో పేద సామాన్య మధ్యతరగతి చదువుకొని ఉద్యోగాలు రాక విదేశాలకు వలస వెళ్లి నానా ఇబ్బంది పడుతున్నారని నిరుద్యోగాన్ని రూపుమాపాలన్న సంకల్పంతో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి లోకేష్





సూచనల మేరకు నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించాలన్న దృఢ సంకల్పంతో జాబ్ జాబ్ మేళా కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు రైల్వేకోడూరులో జాబ్ మేళా కార్యక్రమం ద్వారా 200 మందికి ఉద్యోగాలు చిట్వేల్లో జాబ్ మేళా కార్యక్రమం ద్వారా 150 మందికి ఉద్యోగాలు ఇప్పించడానికి సహకారం అందించినందుకు ఎంతో సంతోషంగా ఉందని నరసింహ ప్రసాద్ అన్నారు నిరుద్యోగ సమస్య అన్నది రైల్వే కోడూర్ ప్రాంతంలో యువతను పట్టిపీడిస్తుందని నిరుద్యోగాన్ని రూపుమాపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో మూతబడ్డ అప్ప జ్యూస్ ఫ్యాక్టరీ పునర్ ప్రారంభించేందుకు స్థానికంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ మంగంపేటలో స్థానిక చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు అందించేందుకు 100% ప్రయత్నం చేస్తానన్నారు పేదరికంలో నుండి చదువుకుని ఉద్యోగానికి దరఖాస్తు చేసుకొని ఉద్యోగం పొందిన ప్రతి ఒక్కరి సంతోషాన్ని చూస్తూ ఉంటే రైల్వే కోడూరు ప్రాంత అభివృద్ధికి ఎంత చేసిన తక్కువ అనిపిస్తుందన్నారు యువత భవిత బాగుండాలంటే కుటుంబ వ్యవస్థ అభివృద్ధి చెందాలంటే ప్రతి కుటుంబంలోని చదువుకున్న యువతకు ఉద్యోగం అవసరమని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన
# టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్

**కాకినాడ బ్యూరో జగ్గంపేట మార్చి 20 సూర్య న్యూస్ :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, కాకినాడ జిల్లా తెలుగుదేశం




పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్యానికి ఆర్థికస్తోమత లేని బాధితులు సాయం కోసం అర్థించగా స్థానిక ఎమ్మెల్యే, జ్యోతుల నెహ్రూ సిఫార్సులతో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి సాయం మంజూరై అందజేశారు. 9 నెలల కూటమి ప్రభుత్వం కాలంలో నియోజకవర్గంలోని అనేక మందికి సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరులో జ్యోతుల నెహ్రూ కృషి చేశారు. అని నవీన్ అన్నారు. ఈ మేరకు జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామానికి చెందిన వనం దుర్గాప్రసాద్ కి 50వేల రూపాయలు, చీర నాగేశ్వరరావు కి 61049, సిరిపురం వీర వేణి కి 37551 చెక్కులను బాధితులకు అందించారు. గండేపల్లి మండలం బొర్రంపాలెం గ్రామానికి చెందిన మంగిన ఉమామహేశ్వరరావు వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం సమకూర్చిన 4లక్షల 30,000 రూపాయలు ఎల్ వో సి లెటర్ జ్యోతుల నవీన్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ ఆరోగ్యం దేశాభివృద్ధికి మూలమని ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి సాయం ఆశాజ్యోతి కావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో పైడిపాల సూరిబాబు, ముండ్రు ఎర్రబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, సింగర మ్మ అమ్మవారి దేవస్థానం చైర్మన్ తొట్టిపూడి నాగేశ్వరరావు, కనవ రెడ్డి రామకృష్ణ, గండేపల్లి మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి వెంకటలక్ష్మి బాబ్జి, పల్లపు సుబ్బారావు, సియాధుల పెద్దకాపు, గుమ్మల్ల అనంతలక్ష్మి, తొగరు యేసు తదితరులు పాల్గొన్నారు.

## అనాదికార చేపల వేటపై చర్యలు తీసుకోవాలంటూ వినతి


**కాకినాడ బ్యూరో సామర్లకోట మార్చి 20 సూర్య న్యూస్** సామర్లకోట పట్టణ ప్రజలకు త్రాగునీరు అందించే ఎన్ఎఫ్సిఎల్ చెరువులో అనాదికార చెపలవేట కొనసాగుతుందని



దానిపై చర్యలు చేపట్టి ప్రజలకు రక్షిత మంచినీరు అందించాలని 13వ వార్డు కౌన్సిలర్ నేతల హరిబాబు మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీవిద్య కు వినతిపత్రం అందజేశారు. గురువారం ఆయన కమిషనర్ ను కలిసి ఫిల్టర్ బెడ్ చెరువు పరిస్థితి పై వివరించారు. ఫిషర్ మెన్ సొసైటీ కి చేపలవేటకు ఇచ్చిన గడువు ఈనెల 16వ తేదీతో ముగిసిందని తదుపరి 10 రోజుల్లో చెరువును మొత్తం ఎండగట్టి తదుపరి కొత్తగా నీరు పెట్టాలని చెప్పగా చేపల వేటకోసం రాత్రి సమయాల్లో ఔట్లెట్స్ వాల్వ్ ఆపి అనాదికారికంగా చేపలవేట కొనసాగిస్తున్నారని వివరించారు. అలా చెరువు జలాలు బయటకు వెళ్లకుండా అనాదికారికంగా చేపల వేట నిర్వహించే వారిపై చర్యలు తీసుకుని చెరువు ద్వారా పట్టణ ప్రజలకు రక్షిత మంచినీరు అందించాలని కౌన్సిలర్ హరిబాబు కమిషనర్ ను కోరారు.

## టీడ్కో గృహాలను పరిశీలించిన
# సిపిఎం నాయకులు


**ధర్మవరం మార్చి 20 సూర్య న్యూస్** పట్టణ పరిధిలోని ఎల్ 4 కాలనీ సమీపంలో ప్రభుత్వం నిర్మించిన అపార్ట్మెంట్ లను గురువారం సి పి ఎం నాయకులు జంగాలపల్లి







పెద్దన్న,ఆలకుంట మారుతీ, టీ. అయూబ్ ఖాన్ పరిశీలించుట జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2017 సంవత్సరము అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం లబ్ధిదారులను ఎంపిక చేసి ఈ గృహాల నిర్మాణం చేపట్టారని, ఆ తరువాత 2019 నుండి 2024 వరకు అధికారం లో వున్న వైసీపీ ప్రభుత్వం కూడా ఈ గృహాలని పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయ లేదన్నారు. ఇప్పుడు ఏర్పాటు అయిన కూటమి ప్రభుత్వ ము, ప్రజా ప్రతినిధులు, అధికారులు ఎవరు ఇప్పటికి ఇక్కడ కన్నెత్తి చూడలేదన్నారు, టీడ్కో గృహాల నిర్మాణం చేపట్టి దాదాపు ఎనిమిది సంవత్సరాల కాలం పూర్తి కావస్తున్న, ఇప్పటికీ మూడు సార్లు ప్రభుత్వాలుమారిన, ప్రస్తుత స్థానిక ఎమ్మెల్యే, క్యాబినెట్ మంత్రి అయినప్పటికీ, పూర్తి కాకుండా అసంపూర్తిగా వున్న ఈ సముదాయలను ఇప్పటికైనా పేదలకి అందజేయాలనీ డిమాండ్ చేశారు. ఈ పనులు ప్రారంభం చేసినప్పటి నుండి ఇప్పుడుకి ముగ్గురు ముఖ్యమంత్రులు మారినరాని, అదేవిదంగ కాంట్రాక్టర్ లు కూడా ముగ్గురు మారటం జరిగినదని తెలిపారు. ఇక్కడ కనీస సౌకర్యాలు అయిన విద్యుత్, రోడ్డు, డ్రైనేజీ పనులు వంటివి ఇంకా చాలా దారుణంగా ఉన్నాయని, అంతే కాకుండా పనులకు వాడిన సామాగ్రి నాసిరకమైనది వినియోగించారని, ఇక్కడ పనులను పరిశీలించడం వలన మేము ప్రత్యక్షంగా చూసామన్నారు, లబ్ధిదారులు కి గృహాలని అందజేయకనే గోడలు కి పగుళ్ళు వచ్చాయని, వీటిలో పేదల నివాసం సాధ్యం కాదని అన్నారు, సమీపంలో వున్న ఎల్ 4- ఎల్ 3,కాలనీ లలో కూడా ప్రజలతో మాట్లాడి వారు ఎదుర్కొంటున్న మంచినీరు, వీధి లైట్లు, డ్రైనేజీ కాలువలు, మరియు కుక్కల బెడద కూడా అధికంగా ఉందని స్థానికులు నాయకులు కి తెలిపారు. ఇన్ని సమస్యలకి నిలయంగా వున్న ఈ ప్రాంతాలలో అధికారులు ప్రజా ప్రతినిధులు పర్యటిస్తే ప్రజా సమస్యలు తెలుస్తాయన్నారు. ప్రజా సమస్యలు పై ఈ నెల 25 జిల్లా కేంద్రం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయము వద్ద జరిపే నిరసన కార్యక్రమానికి సి పి ఎం పార్టీ నాయకులు కార్యకర్తలు పేదల తో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలి రావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం నాయకులు గుంపు హరి, సి పి ఎం నాయకులు వెంకటస్వామి, నారాయణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఢిల్లీ లోని ప్రెసిడెంట్ ఎస్టేట్స్ రాష్ట్రపతి భవన్ నుండి ఆహ్వానం






**ధర్మవరం మార్చి 20 సూర్య న్యూస్** కేంద్ర ప్రభుత్వం చేతి వృత్తుల వారికి ప్రోత్సాహం కల్పించుటకు అలాక్రిటీ ఎక్స్ పో 2025 డ్యూరింగ్ ద పర్పుల్ ఫెస్ట్ లో భాగంగా చేతి కళాకారుల మూడు రోజులు దేశంలో దాదాపు 12 మందికి ఆహ్వానం అందింది ఆంధ్రప్రదేశ్ నాకు ప్రదర్శన కోసం రాష్ట్రపతి భవన్ నందు ఎక్స్ పో నిర్వహణకు చిప్పల చంద్రశేఖర్ కు ఆహ్వానించారు. దేశ రాజధాని లో హస్తకలలు ప్రతేకతలను తెలుపుట ఏంతో గొప్పవిషయం అని చిప్పల చంద్రశేఖర్ తెలిపారు.

# ఏపి స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

**హాలహర్వి మార్చి 20 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు మార్చ్ 22వ తేదిన జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్ ఆనంద్ రాజ్ కుమార్ , జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.రమాదేవి తెలిపారు. గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. ఈ జాబ్ మేళాలో YSK Infotech Pvt Ltd, Greentech Industries,Young India కంపెనీలు పాల్గొంటున్నట్లు తెలిపారు. జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్ ఏదైనా డిగ్రీ,చదివి 18-




35 సంవత్సరాల లోపు వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈ జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 నుండి 20 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 9010003132 నంబర్ ను సంప్రదించగలరన్నారు.

## ఈనెల 23న ఉచిత వైద్య శిబిరం

**జగ్గయ్యపేట మార్చి20 సూర్య న్యూస్ :** శ్రీ వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ విజయవాడ వారి సహకారంతో,జెఆర్సీ విద్యాసంస్థల వారి సౌజన్యంతో



ఈనెల 23వ తేదీన జగ్గయ్య పేట పట్టణంలో జె ఆర్ సీ కాలేజ్ లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్ ను శాసనసభ్యులు శ్రీరాం రాజగో పాల్ (తాతయ్య) గురువారం ఆయన నివాసంలో వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడుతూ జగ్గయ్యపేట నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవా సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాకరపర్తి సోమేశ్వరరావు,జిల్లా గౌరవాధ్యక్షులు పేరూరి నరసింహారావు,జిల్లా అధ్యక్షులు యన్నకుల రాంబాబు, సెక్రటరీ పెనుగొండ రామకృష్ణ , జిల్లా ట్రెజరర్ కంభంపాటి రవి కుమార్, జిల్లా కో ఆర్గనైజర్ పువ్వాడ పార్థసారథి, టౌన్ అధ్యక్షులు క్లరపాటి వెంకటేశ్వర్లు ( కొండ), యూత్ అధ్యక్షులు చౌవట రమేష్,సెక్రటరీ గోనుగుంట్ల ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లి గ్రామపంచాయతీలో కోట్లు మింగిన
# తిమింగలాలపై చర్యలు తీసుకోండి

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్

**వేంపల్లి మార్చి 20సూర్య న్యూస్:** జిల్లాలోనే మేజర్ పంచాయతీ అయినా వేంపల్లి గ్రామపంచాయతీలో కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని మింగిన తిమింగలాలపై చర్యలు




తీసుకోవాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ కోరారు ఈ మేరకు 2019 నుండి 2022 వరకు పంచాయతీలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కోరుతూ ఈనెల10వ తారీఖున జిల్లా పంచాయతీ అధికారి కి వినతి పత్రం ఇవ్వగా ఆమె డి ఎల్ పి ఒ ఏ ఎస్ రమాదేవి , పులిరాంసింగ్ లతో కూడిన విచారణ కమిటీ వేంపల్లి పంచాయతీలో విచారణ కు రావడం జరిగిందని చెప్పారు ఈ సందర్భంగా వారిని కలిసి నట్టు చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 2019 నుంచి 2022 మధ్యకాలంలో ఇక్కడ పనిచేసినటువంటి ఈవో భూమి రెడ్డి మల్లికార్జున రెడ్డి , జూనియర్ అసిస్టెంట్ జంగిటి హరి కృష్ణ లు కలిసి తమకు ఇష్టం వచ్చినటువంటి సిబ్బందిని నియమించుకొని దొంగ పుస్తకాలు ముద్రించి ప్రజల వద్ద ఇష్టానుసారంగా పన్నులు వసూలు చేసి దిగమింగారని చెప్పారు. ఇంటి పేరు మార్పు కొరకు ఒక ధర ప్లాన్ అప్రూవల్కు ఒక ధర మంచినీటి కొళాయి కనెక్షన్ కు ఒక ధరలు కేటాయించి తమకు ఇష్టం వచ్చిన విధంగా ప్రజల వద్ద నుండి డబ్బులు వసూలు చేసి ప్రభుత్వ ఖాతాలో జమచేయకుండా తమ జేబులు నింపుకున్నారని అన్నారు.అవినీతి అంతం %చీణూా% పంతం కాబట్టి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, ఫిర్యాదు మేరకు వేంపల్లి పంచాయతీలో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి ఈవో తో పాటు పొరుగు సేవల సిబ్బందిని సస్పెండ్ చేయడం జరిగిందని అన్నారు. ఇదే తరహాలోనే గత మూడేళ్లలో జరిగిన అవినీతి పై రశీదు పుస్తకాలలోని ఎమ్మార్ నెంబర్ల వారీగా చూసి నిగ్గు తేల్చిన అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అవసరమైతే కొన్ని రశీదులు తీసుకుని డబ్బులు కట్టారా పంచాయతీ కి అని ప్రజలను విచారణ చేయాలని చెప్పారు. ఇదివరే నెలలుగా ఎలాంటి విధులు నిర్వహించని జూనియర్ అసిస్టెంట్ ఈఓ సస్పెండ్ అయిన వెంటనే కార్యాలయంలో ఉన్న రికార్డులను తన అధీనంలోకి తీసుకోవడం లో ఉన్న శ్రద్ద ఉద్యోగ నిర్వహణ పై ఎందుకు లేదని అన్నారు. అదేవిధంగా వీరి విషయంలో కూడా క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను వెలికి తీసి భవిష్యత్తులో ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడకుండా భయపడేవిధంగా శాఖపరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విచారణ అధికారులను కోరినట్టు చెప్పారు. రికార్డులు జమ్మలమడుగు లో ఉన్నందువల్ల అవి ఇక్కడికి వచ్చిన వెంటనే క్షుణ్ణంగా పరిశీలించి వాస్తవాలను బయటకు తీసి డిపిఒ కు నివేదిక సమర్పిస్తామని విచారణ అధికారులు చెప్పినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు సింగారెడ్డి రామ మునిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలు భద్రతకు పటిష్ట చర్యలు

: జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ బ్యూరో మార్చి 20 సూర్య న్యూస్** ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.





గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీ ఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్ రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ, ఎన్నికల అగ్ని మాపక శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గోదామును పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్.రాజేశ్ కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా, తెదేపా ఎస్.అప్పారావు,బీఎస్పీ బి.జయప్రకాష్,కాంగ్రెస్, కె. కృష్ణమోహన్ ఆప్, ఆర్. వెంకటేశ్వరరావు వైఎస్సార్సీపీ, సీహెచ్.రమేష్ బాబు,భాజపాటి.ఈశ్వరరావు,సీపీఎం ఎ. సత్యనారాయణ,జనసేన ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ దేవాలయంలో
# నవగ్రహాల ప్రతిష్ఠ

**పామిడి మార్చి 20 సూర్య న్యూస్ :** పట్టణంలో ఉన్నటువంటి దత్తాత్రేయ దేవాలయము నందు గురువారం అనఘాత్రేయ దత్త పాదుక క్షేత్రంలో నవగ్రహ ప్రతిష్ఠ అనంతర మండల పూజాకార్యక్రమాలు చేపట్టారు. గణపతి పూజ,అనఘా దేవి దత్తాత్రేయ, పూజలు నవగ్రహ విశేష అభిషేక అష్టోత్తరపూజలు, కార్యసిద్ధి ఆంజనేయ స్వామి గోపుర కళశకుంభభిషేకం అనంతరం నవగ్రహ శాంతి హోమము, పూర్ణాహుతి గావించి తీర్థప్రసాదాలు అందించారు. మైసూర్ నుండి వచ్చిన దత్త శంకరస్వామి %ఎ%ఆధ్వర్యంలో ఈపూజలు చేశారు. వచ్చిన పత్రాలు అందరికి అన్నదానం కార్యక్రమం కూడా చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎం శ్రీధర్, లక్ష్మీనారాయణ రెడ్డి మరియు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఏకపక్షంగా వైసీపీ కార్యకర్తలపై కేసులు దుర్మార్గం

వైసీపీ నియోజకవర్గ ఇంచార్జి తన్నీరు

**జగ్గయ్యపేట మార్చి20 సూర్య న్యూస్ :** పెనుగంచిప్రోలు అమ్మవారి జాతరలో ప్రభల ఊరేగింపులో జరిగిన ఘర్షణలో పోలీసులు వైసీపీ కార్యకర్తలపై కేసులు బనాయించడం దారుణమని వైసీపీ జగ్గయ్యపేట నియోజక వర్గ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. గురువారం జగ్గయ్యపేట కోర్టులో బందరు జిల్లా జైలుకు రిమాండ్ పై వెళ్తున్న వైసిపి కార్యకర్తలను తన్నీరు పరామర్శించారు.స్థానిక పోలీస్ స్టేషన్ సెంటర్ లో అధికార పార్టీ, వైసిపి కార్యకర్తల మధ్య జరిగిన గొడవలో పోలీసులు గాయపడ్డ సంఘటనలో ఉన్నత విద్యావంతులపై కేసులు పెట్టి వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.ఈ సంఘటనను వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆయన వెంటనే పార్టీ లీగల్ సెల్ సుధాకర్ రెడ్డి తో మాట్లాడి బాధితులకు అండగా ఉండాలని చెప్పారన్నారు.బాధితులకు



న్యాయం జరిగేలా పార్టీ చూసుకుంటుందని, వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపూడి గాంధీ జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, జిల్లా కార్యదర్శి మాతంగి నాగబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, న్యాయవాదులు పసుపులేటి సత్య శ్రీనివాసరావు, శివరాత్రి పృథ్వి, విజయవాడ కనకదుర్గ అమ్మవారిఆలయం మాజీ డైరెక్టర్ నంబూరి రవి, సర్పంచ్ బోశెట్టి బ్రహ్మం, పెనుగంచిప్రోలు మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కాకాని హరి, కన్నమాల శామ్యూల్, జగ్గయ్యపేట నియోజకవర్గం మహిళా విభాగ అధ్యక్షురాలు చల్లా సుశీల, పట్టణ యువజన విభాగ ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం,వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

**జిల్లా కలెక్టర్ డా జి లక్ష్మీశ**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి20 సూర్య న్యూస్** ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని,పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా



ఉండాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశిం చారు. సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడిలోని ఈవీఎం,వీవీప్యాట్ గోదామును గురువారం జిల్లా కలెక్టర్,అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు తదితర పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను అందించడం జరుగుతోందన్నారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో డీఆర్వో లక్ష్మీనరసింహం, వై రామయ్య( టీడీపీ), ఎం.వినోద్ కుమార్ (బీఎస్పీ), తరుణ్ కాకాని (బీజేపీ),యేసుదాసు (ఐఎన్సీ), కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆశ్రమంలో

# రుచికరమైన భోజనం

**రాయదుర్గం మార్చి 20 సూర్య న్యూస్** రామకృష్ణ వృద్ధుల ఆశ్రమం లో ఈ రోజున శిరిగేదొడ్డి గ్రామ వాస్తవ్యులు శ్రీమతిశ్రీ మరెన్న మమత గారి వివాహ వార్షికోత్సవం






సందర్భంగా అన్నవితరణ కార్యక్రమం నిర్వహించరు, పలు రకాల రుచికరమైన వంటలతో కుటుంబ సమేతంగా ఆశ్రమ వృద్ధులకు భోజనం వడ్డించారు, తదనంతరం వయసు పైబడిన వృద్ధుల అనుభవలను పంచుకొని వాళ్ళతో గడిపారు,ఈ సందర్భంగా సత్యనారాయణ, రామాంజినేయులు మాట్లాడుతూ అన్నదానాన్ని మించిన దానం మరొకటి లేదని పెద్దలు అన్న మాట,ఎందుకంటే ఏది దానంగా ఇచ్చినా.ఎంత ఇచ్చినా కూడా ఇంకా ఇంకా కావాలనిపిస్తుంది. కానిఅన్నదానంలో మాత్రందానం తీసుకున్నవారు. ఇంక చాలు అని సంతృప్తి పడతారు. అన్నదానం చేయలేకయినా అన్నం పెట్టే ఇంటినన్నా చూపించమని పెద్దలు చెప్తారు. దీనినిబట్టి అన్నదానం ఎంతటి విశిష్టమైనదో మనకు అర్ధమవుతోంది.కాబట్టి అనాధలకు , అభాగ్యులకు , వృద్ధులకు కడుపు నింపే అవకాశం వస్తే , ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోకండి అని తెలిపారు, స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న అన్నదానాలా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో చేంజ్ ఫర్ సొసైటీ టీం, రేవన్న, చంద్ర, ఉమేష్ తిప్పేస్వామి, అజయ్ నాగలక్ష్మి, దానవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

**జగ్గయ్యపేట మార్చి20 సూర్య న్యూస్** జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి అన్నేపాగ సుందర రావు, ప్రధాన కార్యదర్శి పదవికి మెట్టెల ఆంజనేయులు, ఉపాధ్యక్ష




పదవికి డి నాగేశ్వరరావు, మహిళా కార్యదర్శి యమ్ ప్రతిభ నామినేషన్ దాఖలు చేశారు. పై పదవులకు మరెవరు కూడా నామినేషన్ దాఖలు చేయకపోవడంతో బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా అన్నేపాగ సుందర రావు ప్రధాన కార్యదర్శిగా మెట్టల ఆంజనేయులు ఎన్నిక ఏకగ్రీవం అయినట్లుగా గురువారం ఎన్నికల ఆఫీసర్ అభ్యర్థులకు డిక్లరేషన్ ఇచ్చారు.ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ ఆఫీసర్ గా సీనియర్ న్యాయవాది కే మార్షల్ స్టాలిన్,అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ గా కే శ్రీనివాసరావు ఎన్నికల ప్రక్రియను విజయవంతం చేశారు.ఎన్నికల ప్రక్రియలో గెలిచిన అధ్యక్ష కార్యదర్శులకు బార్ సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు ఇవి జగన్నాధ రావు ,బి వెంకట రామయ్య,కాసరగడ్డ నాగేశ్వరావు,గుంటక లక్ష్మీనారాయణ, టీ ఎల్ నరసింహారావు,పూల నాగరాజు, రావూరి లక్ష్మీనారాయణ, శ్యామల,నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో...

# ఉపాధితో కూడిన నూతన కోర్సు ప్రారంభం

**గుంతకల్లు మార్చి 20 సూర్య న్యూస్ :** స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో రాబోవు విద్యా సంవత్సరం 2025-26 నుండి డిగ్రీ





స్థాయిలో ఆయా కోర్సులను పూర్తి చేసుకున్న విద్యార్థులకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో, డైరెక్టర్, ఉన్నత విద్యాశాఖ, మంగళగిరి, విజయవాడ, వారు నూతన కోర్సును ప్రవేశ పెట్టడానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇందులో భాగంగా ఇరువురి సభ్యుల బృందం నగేష్ బాబు మరియు రాజా హర్ష కళాశాలలో పర్యటించి ప్రిన్సిపాల్ డా.ఎ.లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ఎ రవిశంకర్ శర్మ, అకడమిక్ కోఆర్డినేటర్ యస్ పావని, ఐ.క్యూ.ఏ.సీ కోఆర్డినేటర్ యస్ జహ్రుల్లా, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ నాగరాజు మరియు ఇతర సినియర్ ఆధ్యాపక బృందంతో చర్చించడం జరిగింది. అప్రెంటిస్ తో కూడిన డిగ్రీ ప్రోగ్రాం (ఏ.ఈ.డి.పి)కోర్సులను ప్రవేశపెట్టడానికి అన్ని అర్హతలు వసతులు గల కళాశాలగా గుర్తించి ఉన్నత విద్యాశాఖ వారు శ్రీ కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఎంపిక చేయడం జరిగింది. ఈ డిగ్రీ కోర్సులో భాగంగా సిఆర్ఐఎస్పి సంస్థ ఇతర సంస్థలతో పరస్పర సహకారంతో విద్యార్థులకు నైపుణ్య నైపుణ్యాభివృద్ధి నేర్పించడం జరుగుతుంది. చివరి సంవత్సరంలో విద్యార్థులకు నిర్దేశిత స్టైఫండ్ తొ కూడిన శిక్షణ ఇవ్వడమే కాక కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులకు తప్పనిసరిగా పేరుపొందిన సంస్థలలో ఉద్యోగాలను కల్పించడం కూడా జరుగుతుంది. ఈ విధమైన ఉద్యోగార్హత, నైపుణ అభివృద్ధితో కూడిన నూతన కోర్సులు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపక బృందం హర్షం వ్యక్తం చేశారు.

# బలభద్రపురం గ్రామాన్ని కాపాడండి

**- అసెంబ్లీలో ఎమ్మెల్యే నల్లమిల్లి**

**బిక్కవోలు మార్చి20 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలోని ప్రజలు ఇటీవల ఎక్కువగా క్యాన్సర్ బారిన పడటంపై దానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అసెంబ్లీ ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఇటీవల దాదాపుగా 200 మంది క్యాన్సర్ వ్యాధి బారిన పడటం చాలా ఆందోళనకరమైన విషయం అని ఏ ప్రాంతంలోను లేని విధంగా ఒకే గ్రామంలో రెండు నుండి మూడొందల మంది క్యాన్సర్ బారిన పడి ఇప్పటికి 30 మంది మరణించడం జరిగిందని దీనికి కారణం అంతుబట్టని పరిస్దితి అక్కడ ఉన్నదని గత ప్రభుత్వ





హయాంలో జగన్మోహనరెడ్డి ప్రత్యేక శ్రద్ధతో అప్పటి ఎమ్మెల్యే అవినీతితో నెలకొల్పిన గ్రాసిం ఇండస్ట్రీ అనే ఒక కెమికల్ ఇండస్ట్రీ వల్ల ఈపరిస్థితి వస్తుందని ఆగ్రామస్తులు అభిప్రాయ పడుతున్నారన్నారు.సల్ఫ్యూరిక్ యాసిడ్, కాస్టిక్ సోడాలాంటి దాదాపు 56 రకాల కెమికల్స్ ఆ పరిశ్రమ నుండి ఉత్పత్తి కావడం దానివలనే ఇటువంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రజలు భావిస్తున్నారని ప్యాక్టరీకి సంబంధించిన ముడిసరుకు , ఉత్పత్తుల రవాణా నిమిత్తం వందలాది వాహనాలు గ్రామంలో ప్రయాణించడం వలన వాయు కాలుష్యం, శబ్దకాలుష్యం వస్తుందని అంతేకాక ప్యాక్టరీ వలన జలకాలుష్యం కూడా జరుగుతుందని అందరూ భావిస్తున్నారు అనేకసార్లు కోరినప్పటికీ పర్యావరణ శాఖ ఏ విధమైన శ్రద్ధ అక్కడ చూపించడం లేదని ఇంతమంది క్యాన్సర్ బారిన పడినందున ప్రభుత్వం శ్రద్ధ తీసుకుని అక్కడ ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటు చేసి దీనికి కారణాలను తెలుసుకోవలసిన అవసరం ఉందని కోరుచున్నాను ప్రత్యేకంగా పర్యావరణశాఖ, వైద్య ఆరోగ్య శాఖలు ఈ విషయంపై దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని సభ ద్వారా కోరుకుంటున్నానని ఆయన అన్నారు.

# ప్రజారోగ్యంతో జలగాటం..!

**కోడూరు పంచాయతీ తుమ్మలకుంట గ్రామంలో పాచి పట్టిన ఆర్వో ప్లాంట్**

**శుద్ధ జల ప్లాంట్ ను పరిశీలన చేసిన సిపియం బృందం**

**చిలమత్తూరు మార్చి 20సూర్య న్యూస్ :** అసలే వేసవిలో ఎండలు పెరుగుతుండగా మండల వ్యాప్తంగా తాగునీటి ఎద్దడి పెరుగుతోంది. కోడూరు పంచాయితీ తమ్మలకుంట





గ్రామంలో మిత్ర నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారగా శుద్ధ జల వ్యాపారం జోరందుకుంది. శుద్ధ జల ప్లాంట్ లో నీటిని నిలువ చేసే ట్యాంక్ లో ఉన్న పాచి పట్టిన నీరు నిల్వ చేసి ఆ నీటినే ప్రజలకు పంపిణీ చేస్తు ప్రజ ఆరోగ్యన్ని నాశనం చేస్తు డబ్బులు దండుకొంటున్నారు. గ్రామల్లో ఏర్పాటు చేసిన మీనరల్ వాటర్ ప్లాంట్ నెలలు కొద్ది అయిన శుభ్రం చేయడం లేదు, పాచి పట్టిన నీటితో వ్యాపారం చేస్తున్న మీనరల్ వాటర్ ప్లాంట్ నిర్వహకులపై చర్యలు తీసుకోని శుభ్రమైన నీటి ప్రజలకు పంపిణీ చేయలని సిపియం నాయకులు డిమాండ్ చేశారు.

## ప్రాథమిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**- ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత**

**వేంపల్లె మార్చి 20 సూర్య న్యూస్:** అంగన్వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత అన్నారు.



గురువారం స్థానిక జడ్పీ ఉర్దూ పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తలు తమ శక్తి సామర్థ్యాన్ని పెంచుకొని విధుల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించాలని కోరారు. అలాగే పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యకు కావాల్సిన విధానాన్ని బోధించాలని సూచించారు. సూపర్వైజర్ హసీన మాట్లాడుతూ తల్లి పాలు, లోప పోషణ గురించి, పిల్లల సంరక్షణపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య నాణ్యమైన ప్రమాణాలతో బోధన చేయాలని, వీరి వయసుకు తగిన దృఢంగా ఉంచేందుకు ఆటలను కూడా నేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ప్రసాద్, సూపర్వైజర్ నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా

# చర్యలు చేపట్టండి

**- అధికారులకు ఆర్డబ్ల్యూఎస్ ఈఈ పద్మజ సూచన**

**హొళగుంద మార్చి 20 సూర్య న్యూస్ :** వేసవిని దృష్టిలో ఉంచుకొని వేసవిలో మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో ఏ ఒక్క గ్రామంలోనూ ఎలాంటి నీటి ఎద్దడి తలెత్తకుండా ఆయా శాఖల అధికారులు ముఖ్యంగా పంచాయతీ సెక్రటరీలు సర్పంచులు చర్యలు చేపట్టాలని





ఆర్డబ్ల్యూఎస్ డీఈ మల్లికార్జునయ్యా సూచించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మండలంలోని 17 గ్రామ పంచాయతీల సర్పంచ్లతో పంచాయతీ సెక్రటరీలతో ఎంపీడీవో విజయలలిత, ఈవోపీఆర్డి చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మజ, డి ఈ ఈ మల్లికార్జునయ్యలు పాల్గొన్నారు. అనంతరం సమావేశంలో ఎల్లార్తి ,కోగిలతోట,నెరణికి, చిన్నహేట, నాగరకన్వి, గజ్జహళ్లి, సుళువాయి, తదితర గ్రామాల సర్పంచులు అందజేసిన వినతులను పరిశీలించి ఆయా గ్రామాలలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాంలీలకు తెలిపారు. ముఖ్యంగా నెరనికి, కొత్తపేట , తాండా,హొన్నూరు, హొన్నూరు క్యాంపు, నాగరకన్వి, తదితర గ్రామాలలో ఫ్లోరైడ్ నీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గతంలోనే తమ దృష్టికి వచ్చినట్లు ఇందుకోసం ప్రత్యేకంగా వాటర్ ఫిల్టర్ ,ఆర్వో ప్లాంట్ సదుపాయాన్ని అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసేందుకు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాంలీల చర్యలు చేపట్టాలని సూచించారు.మరికొన్ని చోట్ల చిన్నహ్యాట,ఎల్లారెడ్డి గ్రామాలలో పైపులైను నూతనంగా ఏర్పాటు చేయాలని సర్పంచ్ లు ఫిర్యాదు చేశారు.అంతేకాకుండా ఆయా గ్రామాలలో నెలకొన్న తాగునీటి కోసం మండల గ్రాంట్ నిధులతో ప్రత్యేక ట్యాంకులు నిర్మాణం , మరమ్మతులు,చేపట్టి ఎక్కడా కూడా తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఈ వేసవిలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి గ్రామంలోని పంచాయతీ సెక్రటరీ, సర్పంచు, మరియు ఆర్డబ్ల్యూఎస్ అధికారుల దేనిని తెలిపారు.ఆయా గ్రామంలో పర్యటించి తాగునీటికి తీసుకోవలసిన జాగ్రత్తలను చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు రాజశేఖర్ గౌడ్, నాగరాజు ,షఫీ, రంగస్వామి,రాజ్ కుమార్ ,కురువ నాగరాజు, సర్పంచులు ఆర్డబ్ల్యూఎస్ అధికారులు వెంకటరమణి, తదితరులు పాల్గొన్నారు.


## మారుమూల గిరిజన ప్రాంతాలకు ప్రభుత్వ పథకాలు అందించడమే...

# ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ లక్ష్యం

**రాష్ట్రపంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క**

**మహబూబాబాద్ మార్చి 20 సూర్య న్యూస్:** ఏజెన్సీలోని మారుమూల గిరిజన ప్రాంతాలకు, వ్యవసాయం,రోడ్లు ఇతర మౌళిక అన్ని రంగాలను అభివృద్ధి పరచడంలో రాష్ట్రంలో రేవంత్ సర్కార్ ముందుంటుందని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క అన్నారు. మండలంలో గురువారం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్స వాలు,పలు పనులకు భూమి పూజ కార్యక్రమంలో మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మీనరసిపురం నుండి గౌరారం వెళ్లి రహదారిపై వట్టే వాగుపై బ్రిడ్జి, రోడ్డు పనులనిర్మాణంనకు నిధులకు మూడు కోట్లు మంజూరు చేసి పనులకు శిలాఫలకం ఆవిష్కరణ చేశారు. గౌరారం నుండి వినోభనగరం గురిమెల్ల వెళ్లే బీటి రహదారి నిర్మాణానికి ఒక కోటి 80 లక్షల నిధులతో భూమి పూజ చేశారు. దామర చెరువు నుండి కోటగడ్డ కు వెళ్లే ఆర్ అండ్ బి రహదారికి మూడు కోట్ల పదిలక్షల వ్యయంతో పనులు పూర్తయి బీటి రోడ్డు ప్రారంభోత్సవం గావించారు . రామచంద్రపురం నుండి తిమ్మాపురం వెళ్లే రహదారిపై వట్టేవాగుపై బ్రిడ్జి నిర్మాణానికి రెండు కోట్ల నిధులతో పనులు గావించి ప్రారంభోత్సవం గావించారు.మండలంలో సుమారుగా 10 కోట్ల నిధులు వెచ్చించి పనులకు ప్రారంభోత్సవాలు,శిలాఫలాలను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ బయ్యారం మండలం పూర్తిగా ఏజెన్సీ మండలం రెండు పంటలు పండితేనే కుటుంబాలు ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని





ఇక్కడ ఒకటే పంట పండటంతో ఇబ్బందులు పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇల్లెందు శాసనసభ్యులు కోరం కనకయ్య సహకారంతో దేవాదుల ఎత్తిపోతల ద్వారా నీళ్లు పాకాల సరస్సు కు, పాకాల చెరువు లిఫ్ట్ ద్వారా పంది పంపులవాగులో వేసి ,గ్రావిటీ ద్వారా నీరు బయ్యారం చెరువుకు రప్పించి అభివృద్ధి పరుస్తామని, రెండు పంటలు పండే విధంగా ఇక్కడ ప్రాంత ప్రజలకు అభివృద్ధి పరిచేందుకు నా నియోజకవర్గంలో పాటు ఇల్లందు నియోజకవర్గంలో కూడా ఒక కంట కనిపెడుతూ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఏజెన్సీ గ్రామాలకు రేవంత్ సర్కార్ ఐటిడి నిధులు 17000 కోట్లు వెచ్చించిందని, ఆ నిధులతో ఈ ప్రాంత రోడ్లు తదితర అంశాలపై సమగ్ర విచారణ చేసి ఈ ప్రాంతంను అభివృద్ధి పరుస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్లు బడుగు బలహీన వర్గాల వారికి అందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని ఎవరు కూడా రేవంత్ సర్కార్లు అధైర్య పడవద్దని వెనకా ముందు పథకాలు అందరికీ వర్తిస్తాయని తెలిపారు. ఓసి వర్గాలలో కూడా కటిక పేదవారు ఉన్నారని, వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా కృషి చేస్తామని తెలిపారు. ఏజెన్సీలోని పోడు రైతులకు త్రీఫేస్ కరెంటు అందే విధంగా కృషి చేస్తామని, దానికి తోడు సోలార్ విద్యుత్ ,పంపు సెట్లను ప్రతి పోడు సాగు రైతులకు అందించే విధంగా తమ వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలంలోని తిమ్మాపురం గ్రామానికి నాకు విడదీయరాని సంబంధం ఉందని ,రాబోయే రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపనలకు వచ్చి మీ ఆశీర్వాదం తీసుకొని మీతో ముచ్చటిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ,తాహాశీల్దార్ బి. విజయ. ఎంపీడీవో విజయలక్ష్మి. బయ్యారం సొసైటీ చైర్మెన్, ఐటీడీఏ డిఇ చందర్ శ్రీనివాస్, ఆర్ అండ్ బి డిఇ,ఏఇ, పంచాయతీ రాజ్ శాఖ ఈఇ, డిఇ,ఏఇ, జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్, ఆర్డిఓ కృష్ణవేణి, డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్,డిఎస్పీ తిరుపతి ,ప్రభుత్వ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.